ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 31 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 9 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### మాజీ ప్రధానులకు భారతరత్న



• 2లో

## తాగునీరు, కరెంట్ పై

# సీఎం సమీక్ష..

### అధికారులకు కీలక ఆదేశాలు



**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**
తాగునీటి సరఫరా, కరెంట్ పై సీఎం రేవంత్ రెడ్డి శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేసవి నేపథ్యంలో రాష్ట్రంలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని.. డిమాండ్ కు తగ్గట్టుగా విద్యుత్ సరఫరా ఉండాలని.. ఇందుకోసం తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గతేడాది కంటే రాష్ట్రంలో ఈసారి అత్యధికంగా విద్యుత్ సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని.. విద్యుత్ అందించటంలో డిస్కంలు సమర్థవంతమైన పాత్ర పోషించాయని సీఎం ప్రశంసించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. వేసవి అవ టసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు.

తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికలు

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు. 'ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులు ఉపయోగించుకోవాలి.

మిగతా 2లో..

## కాంగ్రెస్‌లో చేరిన జీహెచ్‌ఎంసీ మేయర్

**త్వరలోనే తన తండ్రి కూడా చేరతారన్న విజయలక్ష్మి**
**మాజీ ఎమ్మెల్సీ పురాణం సైతం హస్తం నీడలోకి**
**క్యూలో ఉన్న సీనియర్ లీడర్ కడియం శ్రీహరి, కావ్య**
**రేవంత్‌ని కలిసిన టీడీపీ నాయకురాలు సుహాసిని**
**కాంగ్రెస్‌లో చేరవచ్చంటూ ఊహాగానాలు**



**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**
జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీఎంరేవంత్ రెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాగా, త్వరలోనే తన తండ్రి కె కెశవరావు కూడా కాంగ్రెస్ లో చేరతారని విజయలక్ష్మి తెలిపారు..అలాగే ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఈరోజు కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాస్ మున్షీకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పురాణం సతీష్ కాంగ్రెస్ లో చేరడంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్

మిగతా 2లో..

## రైతన్నలకు కేసీఆర్ భరోసా!

### రేపటి నుంచి పల్లె పల్లెకూ గులాబీ బాస్



**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను స్వయంగా తెలుసుకునేందుకు మాజీ సీఎం, గులాబీ బాస్ కేసీఆర్ రంగంలోకి దిగారు. జిల్లాకు చెందిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వారం రోజులుగా ఎండిన పంటపోలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి దీనికి సంబంధించిన నివేదికను అధినేతకు అందజేశారు.. దీంతో స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా కల్పించేందుకు కేసీఆర్? కదలి రానున్నారు.

ముందుగా దేవరుప్పల్

రేపు కేసీఆర్ ఉదయం 9 గంటలకు బయలుదేరి వయ భువనగిరి మీదుగా జనగామ వెళ్తారు.మొదట దేవరుప్పుల లో ఎండిన పంటలను పరిశీలిస్తారుఆ తర్వాత సూర్యాపేట జిల్లా లోని అర్వపల్లి ,

మిగతా 2లో..

### ఇద్దరు అదనపు ఎస్పీల

# సస్పెన్షన్

### డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు

### టెలిగ్రాఫ్ యాక్టుపై రేపు వాదనలు?



**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేసులో అరెస్టయిన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను సస్పెండ్ చేస్తూ డీజీపీ రవిగుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వారిద్దరినీ రెండోరోజు బంజారా హిల్స్ పోలీస్‌స్టేషన్‌లో విచారించారు. వీరితోపాటు గతంలో టాస్క్‌ఫోర్స్ విభాగంలో పనిచేసిన కొందరు ఎస్పైలు, సీఐలనూ విచారిస్తున్నారు. ఎస్ఐబీలో పనిచేసే సిబ్బందినీ విచారి స్తున్నా రు.తాజాగా నలుగురు సిబ్బంది వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ కేసులో నిందితులపై టెలిగ్రాఫ్ యాక్ట్ సెక్షన్లను జత చేసేందుకు సోమవారం కోర్టులో వాదనలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ సందర్భంగానే నిందితుల తరపున న్యాయవాదులకు నోటీసులు జారీ చేసే అవకాశాలున్నాయి. కోర్టు అనుమతిస్తే దేశంలో మొదటిసారి ఈ చట్టం ఈ కేసులో అమలు చేసినట్ల వుతుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు సోమవారం కోర్టును కోరే అవకాశం ఉన్నది.

### రూ. 10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మీర్‌పేట ఎస్సై



• 2లో

### టీవీ, యూట్యూబ్ ఛానెల్స్‌కు కేటీఆర్ నోటీసులు..



• 2లో

## ఆన్‌లైన్‌లో కేక్ ఆర్డర్.. కేక్ తిన్న చిన్నారి మృతి..!



ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ యాప్ లు వచ్చిన తర్వాతా చాలా మంది ఇళ్లలో వండుకోవడం తగ్గించారు. టిఫిన్లు కూడా ఆన్ లైన్ లోనే ఆర్డర్ చేస్తున్నారు. ఇప్పుడు కూరగాయాలు కూడా ఆన్ లైన్ లో ఆర్డర్ చేస్తున్నారు. కూరగాయలు అంటే ఏం కాదు.. కానీ ఫుడ్ విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. ఆ ఫుడ్ మంచిదా కాదా అని తెలుసుకోవాలి. తాజాగా ఓ చిన్నారి బర్త్ డే జరిగింది. చిట్టి తల్లి బర్త్ డే సందర్భంగా తల్లిదండ్రులు ఆన్ లైన్ లో కేక్ ఆర్డర్ ఇచ్చారు. కేక్ రాగానే.. ఆ పాప ఎగిరి గంతేసింది. కుటుంబ సభ్యులు బర్త్ డే కోసం ఏర్పాట్లు చేశారు. చిన్నారి కోసం బంధువులు గిఫ్ట్ లు, బిస్కెట్ ప్యాకెట్లు కూడా తెచ్చారు. అందరు కలిసి

మిగతా 2లో..

## కేటీఆర్‌కు షాక్

### బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు!!



**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**
తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా అధికార కాంగ్రెస్ కు ప్రతిపక్ష బీఆర్ఎస్ కు మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతుంది. ఇదే క్రమంలో

మిగతా 2లో..

## ఎగ్జిట్ పోల్స్ నిషేధం

### ఈసీ ఆంక్షలు

**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**
సార్వత్రిక ఎన్నికల వేళ ఎగ్జిట్ పోల్స్ నిషేధిస్తూ.. ఎన్నికల సంఘం (ఈసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. తొలి దశ పోలింగ్ జరిగే ఏప్రిల్ 19వ తేదీ ఉదయం 7 గంటల నుంచి చివరి దశ పోలింగ్ రోజు అయిన జూన్ 1 సాయంత్రం 6.30 గంటల వరకూ ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ, ప్రసారం, ప్రచురణ చేపట్టకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. అలాగే.. పోలింగ్ ముగియడానికి 48 గంటల ముందు నుంచి ఎలక్ట్రానిక్ మీడియాలో ఫలితాల గురించి అంచనాలతోపాటు ఇతర ఎలాంటి సర్వేలనూ ప్రసారం చేయొద్దని సీరియస్‌గా ఆదేశాలు జారీ చేసింది.

మిగతా 2లో..



# కాంగ్రెస్‌లో చేరిన జీహెచ్ఎంసీ మేయర్

వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కీలక పాత్ర పోషించారు. పురాణం సతీష్ మాట్లాడుతూ.. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ వెంటే ఉన్నామన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం స్తంభించిపోయిందన్నారు. బీఆర్ఎస్ ఇంతకాలం బానిస సంకెళ్లలో కూరుకుపోయిందని ఆరోపించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని విమర్శించారు. తెలంగాణ సంపదను దోచుకున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రిలోనూ 400 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. రేవంత్ నాయకత్వంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని కొనియాడారు.

ఆరు హామీలతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కేటీఆర్, హరీష్ రావు తెలంగాణ ప్రజలను పిచ్చివాళ్లని చేశారని విమర్శించారు.

రేవంత్ తో నందమూరి సుహాసిని భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దివంగత నందమూరి హరికృష్ణ కూతురు, టీడీపీ నాయకురాలు సుహాసిని కలిశారు. శనివారం ఉదయం రేవంత్ నివాసానికి వెళ్లారు. పుష్పగుచ్ఛం అందించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సమక్షంలో ఆమె రేవంత్‌తో భేటీ అయ్యారు. లోక్ సభ ఎన్నికల సమయంలో రేవంత్‌ను సుహాసిని కలవడం ఆసక్తికరంగా మారింది. 2018 ఎన్నికల్లో మహాకూటమిలో భాగంగా టీడీపీ తరఫున కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి సుహాసిని పోటీ చేశారు. సుహాసిని ప్రస్తుతం తెలంగాణ టీడీపీ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్ లో చేరబోతున్నారు. కాసేపట్లో కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కడియం కావ్య రేవంత్ ను కలిసే అవకాశం ఉంది.

# కావ్య పోటీ.. ఓడిపోయే పార్టీ నుంచి వద్దనే!

## పార్టీ మారాలనే ఆలోచన అందుకే
## వరంగల్ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ నుంచి పిలుపొచ్చింది
## మీ అభిప్రాయం మేరకే నా నిర్ణయం.. అనుచరులతో కడియం
## ఏ నిర్ణయమైనా తమ మద్దతుంటుందన్న నేతలు
## నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవనున్న తండ్రీకూతుళ్లు
## ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్న కావ్య



**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**

తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న తన కూతురిని ఓడిపోయే పార్టీ తరఫున పోటీ చేయించదలచుకోలేదని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పార్టీ మారే విషయంపై ఆలోచిస్తున్నది అందుకేనన్నారు. వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి పిలుపు వచ్చిందని, ఏఐసీసీ ప్రతినిధులు తన నివాసానికి వచ్చి పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు. అయితే నియోజకవర్గ నేతలు, కార్యకర్తలను అడిగిన తర్వాతే తన నిర్ణయం చెబుతానని వారికి చెప్పానన్నారు. శనివారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో కడియం సమావేశమయ్యారు. ఆయన కూతురు కడియం కావ్య కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెసలో చేరికకు సంబంధించి కార్యకర్తల అభిప్రాయాన్ని శ్రీహరి కోరారు. దీంతో 'మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మా మద్దతు ఉంటుంది' అని నియోజకవర్గ నేతలు చెప్పారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొంటోందని, నాయకులు అయోమయంలో ఉన్నారని అన్నారు. అరూరి రమేశ్ వద్దు అంటేనే కడియం కావ్యకు వరంగల్ టికెట్ ఇచ్చారని, పార్టీ ఒడిదుడుకుల్లో ఉన్నా.. తాము పోటీ చేయాలనే అనుకున్నామని చెప్పారు. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా మంది నాయకులు పార్టీని వీడి ఇతర పార్టీల్లో చేరారని, జిల్లాలో పార్టీ బలహీన పడిందని అన్నారు.

అధికారంలో ఉన్నా విపక్షంలాగే ఉన్నాం

పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్నా.. తన వెంట ఉన్న నాయకులు, కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే ఉన్నారని కడియం శ్రీహరి అన్నారు. ఇప్పుడేమో అధికారం లేక ప్రతిపక్షంలో ఉన్నామని పేర్కొన్నారు. మొదటిసారి పోటీ చేస్తున్న కడియం కావ్యను ఓడిపోయే పార్టీ నుంచి పోటీ చేయించవద్దనుకున్నామని తెలిపారు. తాను ఇంకా పార్టీ మారకముందుకే తనపై విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎవరికీ అన్యాయం చేయలేదని, కానీ.. తాటికొండ రాజయ్య, అరూరి రమేశ్, పసునూరి దయాకర్ పార్టీ మారినప్పుడు ఎవరూ మాట్లాడలేదని, ఇప్పుడు మాత్రం అందరూ మాట్లాడుతున్నారని తెలిపారు. కొంత మంది నెలల తరబడి పార్టీలో చేరతామని కాంగ్రెస్ వారి ఇళ్ల చుట్టూ తిరిగినా వారు చేర్చుకోలేదని, కానీ.. ఆ పార్టీ వాళ్లే తన ఇంటికి వచ్చి పార్టీలో చేరమని అడుగుతున్నారని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రస్థానంలో తాను ఒక్క తప్పు కూడా చేయలేదని, ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని, రియల్ ఎస్టేట్, భూ కబ్జాలు చేయలేదని, ప్రైవేటు యూనివర్సిటీలు పెట్టుకోలేదని అన్నారు. తనను విమర్శించే నైతిక అర్హత ఏ ఒక్కరికీ లేదన్నారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో తనపై ఒక్క కేసు కూడా లేదన్నారు. చాలా మంది పార్టీని, ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా ఆస్తులు కూడబెట్టుకున్నారని తెలిపారు. తనను ఆశీర్వదించినట్లే తన కుమార్తెనూ ఆశీర్వదించాలని నేతలను కడియం శ్రీహరి కోరారు. కాగా, కడియం శ్రీహరి, కావ్య ఆదివారం ఉదయం 10.30 గంటలకు సీఎం రేవంత్‌ని కలవనున్నట్లు తెలిసింది. సీఎం రేవంత్, దీపా దాస్‌మున్షీ తదితరుల సమక్షంలో కావ్య కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. వరంగల్ టికెట్ కావ్యకే ఖరారైందని, ఈ నేపథ్యంలో ముందుగా ఆమెనే పార్టీలో చేరుతోందని పార్టీ వర్గాలు తెలిపాయి. కడియం శ్రీహరి సోమవారం ఢిల్లీలో సోనియా, ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం.

# దక్షిణాదిపై వివక్ష

## రూపాయి ఇచ్చే బీహార్‌కు కేంద్రం ఇస్తున్నది 7 రూపాయలు
## అదే రూపాయి ఇస్తున్న తెలంగాణకు అర్ధరూపాయి ఇవ్వట్లే
## తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల పరిస్థితి కూడా ఇంతే
## న్యాయంగా రావాల్సిన వాటాలోనూ కేంద్రం మొండిచేయి
## జనాభా, తక్కువ తలసరి గీటురాయిగా ఏకపక్ష నిబంధనలు
## 15వ ఫైనాన్స్ కమిషన్ రూల్స్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం

**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**

కేంద్ర పన్ను రాబడిలో దక్షిణాది రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన వాటా దక్కట్లేదు. ఉత్తరాది రాష్ట్రం బీహార్ వివిధ పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి ఇస్తున్నదనుకొంటే, దానికి ప్రతిగా కేంద్రం.. ఆ రాష్ట్రానికి రూ. 7.26 తిరిగి చెల్లిస్తున్నది. ఇదే సమయంలో అదే రూపాయి ఇస్తున్న తెలంగాణకు కేవలం 0.47 పైసలనే విదిలిస్తున్నది. ఒక్క తెలంగాణకే కాదు.. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ విషయంలోనూ ఇలాగే పక్షపాతధోరణి అవలంబిస్తున్నది. అందుకే, కేంద్ర పన్నుల్లో తమకు తక్కువ వాటా ఇస్తున్నారని తమిళనాడు, కేరళ, కర్ణాటక తదితర దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రప్రభుత్వంపై ఎప్పటి నుంచో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీడీపీలో 32 శాతం మేర వాటాని కలిగి ఉన్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలకు ఇచ్చే ఆదాయంలో పక్షపాతం ఎందుకు జరుగుతున్నది? 15వ ఆర్థిక సంఘం సిఫారసులతో దక్షిణాదికి జరుగుతున్న నష్టమేంటి?

నిధుల కేటాయింపులు ఇలా..

రాష్ట్రాల సమూహమే దేశం. అంటే కేంద్రప్రభుత్వానికి ఆదాయమంటూ వస్తే అది రాష్ట్రాల నుంచే రావాలి. అలా రాష్ట్రాల నుంచి సేకరించిన నిధులు కేంద్రానికి వెళ్ళిన తర్వాత కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా కొంత మొత్తంలో రాష్ట్రాలకు తిరిగి పంపిణీ అవుతాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం.. ఈ నిధుల కేటాయింపులను నిర్ణయించడానికి ప్రతీ ఐదేండ్లకు ఓసారి ఆర్థిక సంఘాలను (ఫైనాన్స్ కమిషన్) ఏర్పాటు చేస్తారు. కమిషన్‌పై నిర్ణయాధికారం కేంద్రానిదే. ఈ ఫైనాన్స్ కమిషన్ సిఫారసుల ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు పంచుకొంటాయి. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం సిఫారసులు (2021-2026) అమలులో ఉన్నాయి. అయితే, 14వ ఆర్థిక సంఘం ఉన్నంత వరకు కేంద్రం ఆదాయంలో 42 శాతం వాటా రాష్ట్రాలకు పంపిణీ అయ్యేది. 15వ కమిషన్ సిఫారసుల్లో ఈ వాటాను 41 శాతానికి తగ్గించారు.

ప్రమాణాలు ఏమిటంటే?

15వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం.. ఆరు ప్రమాణాలను బట్టి రాష్ట్రాలకు నిధుల పంపిణీ జరుగుతున్నది. రాష్ట్రాల విస్తీర్ణం (15%), రాష్ట్రాల జనాభా (15%), అత్యల్ప తలసరి ఆదాయం (45%), అటవీ, పర్యావరణం (10%), పన్ను వసూలులో రాష్ట్రాల సామర్థ్యం (2.5%), జనాభా నియంత్రణలో రాష్ట్రాల పనితీరు (12.5%)ను బట్టి ఈ కేటాయింపులు చేస్తున్నారు. అయితే, 10వ, 11వ, 12వ, 13వ, 14వ ఆర్థిక సంఘాలు రాష్ట్రాల జనాభాను 1971 సంవత్సర లెక్కల ప్రకారం తీసుకొంటే, 15వ ఆర్థిక సంఘం మాత్రం 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకొన్నది. అలాగే, నిధుల పంపిణీలో మారిన పరిస్థితులను బట్టి కాకుండా అత్యల్ప తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రాలకు 45 శాతం వాటాను కేటాయించింది. ఈ రెండు కారణాల వల్లే.. కేంద్రానికి అత్యధిక రాబడిని వచ్చేలా చేసినప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతున్నది.

జనాభా, రాబడిలో మార్పులు ఇలా..

70వ దశకం మధ్యలో జనాభా పెరుగుదలను నియంత్రించే ప్రయత్నాలను కేంద్రం తీవ్రతరం చేసింది. జననాలను కట్టడి చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలను ప్రకటించింది. దీంతో దక్షిణాదిన ఉన్న కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు జనాభా నియంత్రణను చేపడితే.. ఉత్తరాది రాష్ట్రాల్లో అలా జరగలేదు. దీంతో ఉత్తరాదిన జనవిస్ఫోటనం జరిగింది. పరిశ్రమల స్థాపన, ఉద్యోగావకాశాలు తదితర అభివృద్ధి పనులు దక్షిణాదిన ఊపందుకొని ప్రజల తలసరి ఆదాయం పెరిగితే, ప్రభుత్వాల వైఫల్యం కారణంగా యూపీ, బీహార్ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో అలా జరుగలేదు. దీంతో జనాభాలో 19 శాతం వాటా కూడా లేని దక్షిణాది రాష్ట్రాలు .. ప్రస్తుతం జీడీపీలో 32 శాతం వాటాని కలిగిఉన్నాయి. 1976 తర్వాత ఏర్పాటైన ఫైనాన్స్ కమిషన్లు (10వ ఫైనాన్స్ కమిషన్ నుంచి) 1971 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకొన్నాయి. 14వ ఆర్థిక సంఘం వరకు ఇదే పద్ధతి కొనసాగింది. ఆ లెక్కన జనాభా నియంత్రణ పాటించకముందు ఉన్న జనాభా లెక్కలను తీసుకోవడంతో రాబడి వాటాల్లో దక్షిణాదికి కొంత మేర న్యాయం జరిగింది.

కానీ, 15వ ఆర్థిక సంఘం తాజా జనాభా లెక్కలను (2011నాటి జనాభా లెక్కలు) ఉపయోగిస్తున్నది. అంతేకాకుండా.. 2011నాటి రాష్ట్రాల జనాభాకు, అత్యల్ప తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రాలకు 60 శాతం మేర ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో జనాభా నియంత్రణ పాటించి, పౌరుల తలసరి ఆదాయాన్ని పెంచిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగింది. జనాభా నియంత్రణలో మంచి పనితీరు కనబర్చిన రాష్ట్రాలకు 12.5% పాయింట్లు ఇస్తామన్నప్పటికీ, దీనికి 1971 కాకుండా 2011వ సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకొన్నారు. అలా కూడా దక్షిణాది రాష్ట్రాలకు నష్టమే మిగిలింది. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే.. జనాభాను నియంత్రించకుండా, పౌరుల ఉపాధి కల్పనను గాలికొదిలేసి వారి తలసరి ఆదాయానికి గండికొట్టిన ఉత్తరాది రాష్ట్రాలకే కేంద్రం ఎక్కువ నిధులను కేటాయిస్తున్నది. అందుకే, దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ పరిణామాన్ని ఖండిస్తున్నారు. దేశాభివృద్ధికి చోదకశక్తిగా పనిచేస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు న్యాయంగా దక్కాల్సిన వాటాను ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు.

నష్టాలు ఇలా..

10వ, 15వ ఆర్థిక సంఘం చేసిన సి ఫారసులను పోల్చిచూస్తే దక్షిణాదికి జ రుగుతున్న అన్యాయం స్పష్టమవుతున్నది. 2022-23 ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే తెలంగాణ, ఏపీకి కేంద్రం నుంచి న్యాయంగా రావాల్సిన నిధుల్లో రూ. 23,604 కోట్లు కోత పడ్డాయి. ఇ క, తమిళనాడుకు రూ. 21,284 కోట్లు , కేరళకు రూ. 16,176 కోట్లు, కర్ణాటకకు రూ. 13,346 కోట్లు నషం వాటిల్లింది. ఇదే సమయంలో మధ్యప్రదేశ్.. రూ. 33,855 కోట్లు, యూపీ.. రూ. 12,049 కోట్లు, బీహార్.. రూ. 13, 883 కోట్లు అదనంగా లబ్ధిపొందాయి.

ఒక్కో రాష్ట్రం నుంచి ఒక్కో రూపాయి చొప్పున రాబడి వస్తే.. తిరిగి ఏ రాష్ట్రానికి కేంద్రం ఎంత ఇస్తున్నదంటే? (2023-24 ఆర్థిక సంవత్సరం)

| రాష్ట్రం | చెల్లింపులు(రూ.ల్లో) |
|---|---|
| బీహార్ | బీ 7.26 |
| ఉత్తరప్రదేశ్ | బీ 2.49 |
| మధ్యప్రదేశ్ | బీ 2.09 |
| ఒడిశా | బీ 1.25 |
| రాజస్థాన్ | బీ 1.20 |
| కేరళ | బీ 0.62 |
| ఆంధ్రప్రదేశ్ | బీ 0.52 |
| తెలంగాణ | బీ 0.47 |
| తమిళనాడు | బీ 0.28 |
| కర్ణాటక | బీ 0.17 |




# ఆన్‌లైన్‌లో కేక్ ఆర్డర్.. కేక్ తిన్న చిన్నారి మృతి..!

సంతోషంగా బర్త్ డే జరుపుకున్నారు. చిన్నారి కేక్ కట్ చేసింది. తల్లిదండ్రులు, బంధువులు పాపకు కేక్ తినిపించారు. కేక్ తిన్న చిన్నారి ఒక్కసారిగా కిందపడిపోయింది. వెంటనే పాపను ఆస్పత్రికి తరలించారు.

కానీ అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. పంజాబ్ కు చెందిన మాన్వి తల్లిదండ్రులు ఆన్ లైన్ కేక్ ఆర్డర్ ఇచ్చారు. కేక్ తిన్న చిన్నారి చనిపోయింది. ఈ బర్త్ డే కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మార్చి 24 సాయంత్రం 7 గంటలకు కేక్ కట్ చేసిన చిన్నారి వాంతులు చేసుకుంది. వెంటనే ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## తాగునీరు, కరెంట్ పై సీఎం సమీక్ష..

బోర్ వెల్స్, బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలి, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలి. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.

సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.

మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధుల్లో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలి. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చర్యలు చేపట్టాలి. అందుకు సరిపడినన్న ట్యాంకర్లు సమకూర్చుకోవాలి.' అని సీఎం అధికారులకు నిర్దేశించారు.

# రైతన్నలకు కేసీఆర్ భరోసా!

తుంగతుర్తి మండలాల్లో ఎండిన పొలాలను పరిశీలిస్తారు.. ఆ తర్వాత సూర్యాపేట పట్టణంలో ని జనగామ రోడ్ లో పంటలను పరిశీలిస్తారుఆ తర్వాత సూర్యాపేట లో ప్రెస్ మిట్ నిర్వహిస్తారుఅక్కడి నుండి హాలియ మిర్యాలగూడ రోడ్ పక్కన ఉన్న సాగర్ ఆయకట్టు లో ఎండిన పొలాలను పరిశీలించి హైదరాబాద్ వెళ్తారు%ా

ఇక.. నల్గొండ జిల్లా తర్వాత వరంగల్ ,మెదక్, రంగారెడ్డి జిల్లాలోనూ కేసీఆర్ పర్యటించనున్నారు. క్షేత్ర స్థాయిలో రైతుల కష్టాలను చూసి, వారిలో ధైర్యాన్ని నింపనున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నిర్లక్ష్యాన్నికి గురవుతున్న తీరును ఎండగట్టనున్నట్టు తెలుస్తోంది.

# టీవీ, యూట్యూబ్ ఛానెల్స్‌కు కేటీఆర్ నోటీసులు..

**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమపై దురుద్దేశంతో దుష్ప్రచారం చేస్తున్నారని టీవీ, సోషల్ మీడియా ఛానెల్స్‌కు లీగల్ నోటీసులు పంపారు. కేటీఆర్ శనివారం (30 మార్చి) పలు సంస్థలకు నోటీసులు పంపారు. తనకు సంబంధం లేని విషయాల్లో తన పేరు, ఫొటోలు ప్రస్తావిస్తున్న ప్రతి మీడియా సంస్థ, యూట్యూబ్ ఛానెల్‌పైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటానని, పరువు నష్టం కేసులు పెడతానని కేటీఆర్ హెచ్చరించారు.

ఇప్పటికైనా తమకు, వారి కుటుంబానికి సంబంధం లేని విషయాల్లో దురుద్దేశపూరితంగా ప్రచారం చేస్తున్న వీడియోలను వెంటనే తొలగించాలని వారికి పంపిన లీగల్ నోటీసుల్లో కేటీఆర్ సూచించారు.పక్కా ప్రణాళిక ప్రకారం ఈ ఛానళ్లు, మీడియా సంస్థలు దుష్ప్రచారం చేస్తున్నాయని కేటీఆర్ తన లీగల్ నోటీసులో పేర్కొన్నారు.

కుట్ర, ఎజెండాలో భాగంగా తనపై జరుగుతున్న ప్రచారాన్ని చట్టపరంగా ఎదుర్కొంటానని కేటీఆర్ అన్నారు. తమకు సంబంధం లేని అనేక విషయాల్లో తమ పేర్లు, ఫొటోలను ఉపయోగించుకుని చెత్త థంబ్‌నెయిల్స్ పోస్ట్ చేస్తున్న ఈ ఛానళ్లపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు

# రూ. 10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మీర్‌పేట ఎస్సై

**హైదరాబాద్, మార్చి 30 (అక్షరం న్యూస్)**

లంచం కేసులో మరో ప్రభుత్వ అధికారి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట పోలీస్‌స్టేషన్ ( లో ఎస్సైగా పనిచేస్తున్న బొడ్డుపల్లి సైదులు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. శనివారం ఏసీబీ అధికారులకు అందిన సమాచారం మేరకు పోలీసుస్టేషన్‌లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. బాలాపూర్ మండలం గుర్రంగూడ గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మదాని సుభాష్ నుంచి ఎస్సై సైదులు రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

నజముద్దీన్ అనే వ్యక్తి పెట్టిన కేసుపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండేందుకు గాను ఎస్సై లంచం డిమాండ్ చేశాడు. ఈ మేరకు బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. ఎస్సైపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి నాంపల్లిలోని ఏసీబీ కోర్టు ముందు ప్రవేశపెట్టామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# కేటీఆర్‌కు షాక్

తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదయింది.

కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై తాజాగా చేసిన వ్యాఖ్యలతో హనుమకొండ పోలీసులకు బత్తిని శ్రీనివాసరావు అనే కాంగ్రెస్ నేత ఫిర్యాదు చేయడంతో కేటీఆర్ పై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి 2500 కోట్ల రూపాయల వసూలు చేశారని, కాంగ్రెస్ పెద్దలకు పంపించారని తాజాగా కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

తెలంగాణ భవన్లో జరిగిన సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామంత రాజులాగా రేవంత్ రెడ్డి 2500 కోట్ల రూపాయలు వసూలు చేసి ఢిల్లీకి కప్పం కట్టారని ఆరోపించారు. దీనికోసం రేవంత్ రెడ్డి అందరిని బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు కేటీఆర్.

ఇక ఈ వ్యాఖ్యలను సీరియస్ గా తీసుకుంటున్న కాంగ్రెస్ నేతలు కేటీఆర్ పైన మండిపడుతున్నారు. బత్తిని శ్రీనివాసరావు అనే కాంగ్రెస్ నేత హనుమకొండ పోలీసులకు కేటీఆర్ పై ఫిర్యాదు చేశారు. తెలంగాణ సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మాజీ ప్రధానులకు భారతరత్న

భారతరత్న అవార్డులను ఇవాళ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రధానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల భారతరత్న పొందిన వారు అవార్డులను స్వీకరించారు.

మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్.. అలాగే, ఎమ్ఎస్ స్వామినాథన్, బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాకూర్‌ను మరణానంతరం భారతరత్న అవార్డు వరించింది. పీవీ నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్ రావు.. చరణ్ సింగ్ తరఫున ఆయన మనవడు జయంత్ సింగ్ అవార్డును అందుకున్నారు.

# బాధితుల పిర్యాదులకు వెంటనే స్పందించాలి.

**ఫోక్సో, ఎస్ సి/ఎస్ టి కేసులలో త్వరితగతిన ఛార్జ్ షీట్ వేయాలి.**
**నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి కన్విక్షన్ రేట్ పెంచాలి:**
**పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,**








గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 30/అక్షరం న్యూస్:

సాంకేతిక పరిజ్ఞానం,శాస్త్రీయ పరిశోధనతో సమగ్ర విచారణ చేపట్టి నేరాల నియంత్రణ చేసి చట్టపరంగా సమగ్ర సాక్ష్యాధారాలతో నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలి అని అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజీ) సూచించారు.
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ డీసీపీ లు, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ అధికారులతో శనివారం కమీషనరెట్ కార్యాలయంలో యు ఎల్ కేసులు, గ్రేవ్ యు ఎల్ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్ సి/ఎస్ టి/యు ఎల్ కేసులు,విమెన్ ఎగైనెస్ట్ కేసులు,ఫోక్సో కేసుల పరిష్కారం,ఎన్డిపిఎస్ %చీ% యాక్ట్ కేసుల,ఎన్హెచ్ఆర్సి,ఎస్హెచ్ఆర్సి మహిళా కమిషన్ కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై సమీక్షా నిర్వహించారు.
ఈసందర్బంగా సీపీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు.పోక్సో,ఎస్సీ,ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ 60 రోజులలో పూర్తిచేసి కోర్ట్ లో చార్జిషీట్ వేయాలని సూచించారు.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం,శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలి తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. బాధితుల పిర్యాదులకు, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి. ఓల్డ్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చేయాలని లాంగ్ పెండింగ్ ఉన్న కేసులను రివ్యూ నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతి సిడిపై లో ప్లాన్ అఫ్ యాక్షన్ ఉండాలని తెలిపారు. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలి.
అదేవిధంగా రాబోయే ఎన్నికల సందర్భంగాపోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలొ,పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు.ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారు లందరూ సమిష్టిగా విధులు నిర్వహించాలి.ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల సంఘం సూచనల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలియజేసారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక వ్యక్తుల,రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో భరోసా కల్పించే విధంగా పనిచేయాలని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమ మధ్య%శీ%,నగదు రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే సరి హద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో కాంటాక్ట్ లో ఉంటూ అక్రమ రవాణాను సంబందించిన సమచారం షేర్ చేసుకోవాలని, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా పరిమితికి మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే ఎన్నికల నియమావళి ప్రకారం కేసుల నమోదు చేసి సీజ్ చేసిన నగదును సంబందిత శాఖా వారికీ అందచేయాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా మధ్యం,నగదు అక్రమ రవాణజరగకుండా ప్రత్యేక గస్తీ నిర్వహించి నిఘా ఉంచాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ బాగా చేయాలని సూచించారు.
ఈ సమావేశం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘువేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ,మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్ ,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, సిసిఎస్ ఏసీపీ వెంకటేశ్వర్లు,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, కమీషనరేట్ పరిధిలోని సీఐ, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఉన్న ఒక్కరు చలివేంద్రం మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేయడం లేదు

**స్వచ్ఛంద సంఘాలు ముందుకొచ్చి పేదల ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏకం కావాలి.లలిత శ్రీ. చలివేంద్రం మజ్జిగ కేంద్రం ప్రారంభిస్తాం. లలిత శ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు లలిత శ్రీ.**







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 30/అక్షరం న్యూస్:**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నో స్వచ్ఛంద సంస్థలు పుట్టుకొచ్చిన కరోనా సమయంలో సేవలందించి డబ్బే ప్రధానంగా పనిచేసిన కొన్ని స్వచ్ఛంద సంస్థలు కనుమరుగైపోయాయి. మండుటెండల తో జనాలు బెంబేలెత్తుతుంటే కూలీలు సంఘటిత అసంఘటిత కార్మికులు వలస కూలీలు పనులు చేస్తూ ఎండ తీవ్రత కు దాహార్తిని తీర్చే చలివేంద్రం లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు కేవలం తాము చేసిన సేవలను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ వద్ద స్థలాల కోసం వినతి పత్రం పెట్టడమే తప్ప స్వచ్ఛందంగా సేవ చేద్దామని ఆలోచన లేకపోవడం గమనార్హం. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కార్మికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వెలబడుతుంది.లక్ష్మీ నగర్ లో వ్యాపార కేంద్రాల్లో హాస్పిటల్స్ కు వచ్చే పేషెంట్లకు మహిళలకు కూలీలకు ఎంతో ఉపయోగపడే విధంగా మజ్జిగ కేంద్రాలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన లయన్స్ క్లబ్ లాంటి సంస్థలు కూడా దృష్టి సారించకపోవడం శోచనీయం. గతంలో కొన్ని వ్యాపార సంస్థలు చలివేంద్రాలు నిర్వహించిన వ్యాపారమే ప్రధానంగా వేసవి దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం పట్ల వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

................

లలిత శ్రీ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సేవలు..


గత 11 సంవత్సరాలుగా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలను కొడుకులను ఇంటి యజమానులను కోల్పోయిన కొంతమంది భాగ్యల పాలిట ఆపన్న హస్తము అందిస్తూ నేనున్నానంటూ కరోనా సమయంలో నిత్యవసర వస్తువులు బియ్యం పంపిణీ చేస్తూ అన్నదానాలు చేస్తూ ఇప్పటికి సేవలందిస్తున్న లలిత శ్రీ ఫౌండేషన్ వేసవి కాలం దృష్ట్యా మండుటెండలకు దాహార్తికి గొంతెండుతూ తపించిపోయే పేద ప్రజల కోసం మహిళల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాను త్వరలోనే మజ్జిగ కేంద్రం మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.మండుటెండల్లో పేదల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛందంగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె కోరారు.

# క్రైస్తవులకు నామ ఈస్టర్ శుభాకాంక్షలు


**చెడుపై మంచి విజయమే ఈస్టర్ ..**
**ఎంపీ నామ నాగేశ్వరరావు**

ఖమ్మం/ తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికీ
ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం
పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.
మానవాళికి పాప విముక్తిని కల్పిస్తూ ఏసు క్రీస్తు తనని తాను త్యాగం చేసుకున్న రోజు గుడ్ ఫ్రైడ్ అయితే..తిరిగి వచ్చిన రోజు ఈస్టర్ ఎంతో పవిత్రమైనదని అన్నారు. దేవుడు తిరిగొచ్చినందుకు ఈస్టర్ ని సందడిగా జరుపుకుంటారని, క్రైస్తవులు ఏసుని నిజమైన దేవుడిగా గుర్తించిన రోజే ఈస్టర్ అన్నారు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని చెప్పడమే ఈస్టర్ ఆంతర్యం అన్నారు. ఈ రోజున ప్రార్థనలు చేస్తారు, విందులో పాల్గొంటారు. ఎగ్ రోలింగ్, ఎగ్ ట్యాపింగ్, ఎగ్ డెకొరేషన్ వంటి సాంప్రదాయ ఈస్టర్ గేమ్‌లు ఆడతారని తెలిపారు. ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులకు, సన్నిహితులకు, స్నేహితులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.
ప్రేమ, శాంతి, అహింసా మార్గంలో మానవాళి యావత్తూ నడుచుకోవాలని యేసుక్రీస్తు
చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.
ప్రాణత్యాగం చేసిన క్రీస్తు మూడో రోజే సజీవుడై తిరిగొచ్చిన పవిత్ర దినం ఈస్టర్ అని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందంవెల్లివిరియాలని ప్రార్థిస్తూ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజు ఈస్టర్ అని కొనియాడారు. దేవుని దయతో అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాలని కోరుకుంటూ హ్యాపీ ఈస్టర్ అన్నారు.
మీకు ఆనందం , ఆరోగ్యంతో కూడిన ఆశీర్వాదం ఆ దేవుడు అందించాలన్నారు.ఏసు ప్రేమ ,
త్యాగం గురించి ప్రతిబింబించే సమయం
ఇతరులకు సేవ చేయడానికి మీకు స్ఫూర్తినివ్వాలన్నారు.యేసుక్రీస్తు మరణాన్ని జయించి పునరుత్థానం పొందడానికి సూచికగా ఈస్టర్ ను ఘనంగా జరుపుకుంటారని అన్నారు. యేసుక్రీస్తు పునరుత్థానం క్రైస్తవ చరిత్రలో ఒక కీలకమైన సంఘటన అని, మరణం అంతం కాదని పాప విముక్తి కొత్త జీవితానికి ఇది నాంది అనే ఒక ఆశను ప్రజలకు అందిస్తుందని నామ నాగేశ్వరరావు అన్నారు.



# మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**ఖమ్మం/ వైరా మార్చి 30 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ కలిశారు. శనివారం హైదరాబాదులోని మంత్రి చాంబర్ లో
ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోర్టల్ నాగేశ్వరరావు ఉన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ ...



**ఖమ్మం/ వైరా మార్చి 30 (అక్షరంన్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం వైరా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ భాగ్యరాజ్ వైరా పట్టణంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్లు, తదితర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదును తీసుకెళ్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులందరూ తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఆయన వెంట కానిస్టేబుల్ బాల్య నాయక్ సిబ్బంది ఉన్నారు.

# ఉర్దూ ఘర్ ను అభివృధి చేసి పేద ప్రజల శుభకార్యాలకు అందుబాటులోకి తెస్తా

**ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ గా పూర్తి బాధ్యతలు స్వీకరించిన : నయీమ్ ఖురేషి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మార్చి.30/ అక్షరం న్యూస్**
ఉర్దూ ఘర్ ను మరింత అభివృధి చేసి పేద ప్రజలకు తక్కువ ధరలో శుభకార్యాలు జరుపుకునేందుకు అందుబాటులోకి తెస్తానని నూతన ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి అన్నారు. ఇందులో భాగంగా పాత కమిటీ నుంచి ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి నూతన కమిటీ సంభ్యులైన వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ మేహెముద్, సెక్రటరీ ఎండీ.షరీఫ్, కోశాధికారి జావీద్ సాటే తో కలిసి ఉర్దూఘర్ లో పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా నయీమ్ ఖురేషి మాట్లాడుతూ త్వరలో ఉర్దూ ఘర్ డైలీ రెంట్ విది విధానాలను, ప్రజలకు తెలియ పరస్తానని, ఈ యొక్క అవకాశం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, మ్మెల్యే కూనంనేని సంబశివరావు కు, సాబీర్ పాషా కృత్ణతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ కమిటీ ప్రెసిడెంట్ అన్వార్ , యకూబ్, మరియు మెంబర్స్ ఈ యొక్క కారిక్రమంలో పాల్గొని నూతన ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి కి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉర్దూ మీడియం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయ్యాలి

**ఉర్దూ మీడియం విద్యార్థులు జిల్లాలో పరీక్ష రాసే పరిస్థితి లేదు**
**మైనారిటీ జిల్లా అధ్యక్షుడు : ఎండీ.యాకూబ్ పాషా**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మార్చి.30/ అక్షరం న్యూస్**
తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చెయ్యాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శనివారం నాడు పాఠశాల డైరెక్టర్ కు మెయిల్ ద్వారా కోరినట్టు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్నా ఉర్దూ మీడియం చదివే విద్యార్థులకు నేటివరకు పూర్తిస్థాయిలో పుస్తకాలు పంపిణీ చెయ్యలేదని దీని కారణంగా ఉర్దూ మీడియం విద్యార్థులు జిల్లాలో పరీక్ష రాసే పరిస్థితి లేదని అవేదన వ్యక్తం చేశారు అధికారులు వెంటనే స్పందించి ఉర్దూ మీడియం విద్యార్థులపై నిర్లక్ష్యం వీడి సకాలంలో పాఠ్య పుస్తకాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ విద్యాశాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినట్టు తెలిపారు.



## బొడ్డు సునీత కు వరంగల్ పార్లమెంట్ టికెట్ కొరకు ఉత్సాహంగా రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం

- బొడ్డు సునీత కు వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చే బాధ్యత మీది గెలిపించుకునే బాధ్యత మాది.
- ఉత్సాహంగా రన్ ఫర్ జీసెస్.
- పెద్ద ఎత్తున ప్రకార్డులతో ఎంపీ టికెట్ బొడ్డు సునీత కు ఇవ్వాలని క్రైస్తవుల ప్రదర్శన.




హన్మకొండ జిల్లా /హాసన్ పర్తి /అక్షరం న్యూస్ :

ట్రై సిటీస్ క్రిస్టియన్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో కాజిపేట,వరంగల్,హసన్ పర్తి కేంద్రలా నుంచి మొదలై హనుమకొండ లోని బాపిస్ట్ చర్చ్ వరకు రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున క్రైస్తవులు ప్రకార్డులు పట్టుకొని ఒక్కసారిగా జీసెస్ ఫర్ రన్ వే కార్యక్రమం లో పాల్గొన్నారు.వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ దళిత క్రైస్తవురాలు బొడ్డు సునీత కే కేటాహించాలని వారి ఈ సందర్భంగా తెలియజేశారు.ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా నిత్యం ప్రజల మధ్యనే ఉండే మా దళిత క్రైస్తవురాలు బొడ్డు సునీత.గత 30 సంవత్సరాల నుంచి వరంగల్ పార్లమెంట్ టికెట్ మహిళలకు దక్కలేదని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తూ వస్తున్న బొడ్డు సునీత-అనంద్ కుమార్ ల సేవలు అధిష్టానం గుర్తించాలి అని కోరారు.ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ ఓట్లు దాదాపు నాలుగు లక్షల పైగా మించి ఉన్నాయి,ఈ కీలకమైన ఓట్లు అన్ని కూడా బొడ్డు సునీత కు తప్పకుండా పడుతాయి.కావున దళిత క్రైస్తవుల పట్ల కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం మరోసారి ఆలోచించి వరంగల్ పార్లమెంటు ఎంపీ టికెట్ బొడ్డు సునీత కె కేటాయించాలని డిమాండ్ చేశారు.అనంతరం దేశ శాంతి కోసం, వరంగల్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ టికెట్ బొడ్డు సునీత కు ఇవ్వాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసారు...

## వాక్ఫ్ బోర్డ్ చైర్మన్ సన్మానించిన జమాల్ షరీఫ్



జనగామ జిల్లా/ రఘునాధపల్లి /(అక్షరం న్యూస్) మార్చి 30 :

నూతనంగా నియమితులైన స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ ను శనివారం టి పి సి సి మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ మహమ్మద్ జమాల్ షరీఫ్ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఇమామ్, మొజంల కు ప్రభుత్వం అందించే జీతాన్ని రంజాన్ ముందే అందించాలని కోరారు, తెలంగాణలోని అన్ని వాక్ఫ్ భూములను కాపాడాలని ఆయన కోరారు, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు మహమ్మద్ రఫీ, సల్మాన్, ఆబీదలి, అంక్షావలి, రజి, సమాద్, ఇక్బాల్, మన్నన్, రావుఫ్ తదితరులు పాల్గొన్నారు

## రక్షణ పై త్రైమాసిక సమీక్ష సమావేశం...



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 30/అక్షరం న్యూస్:

జి.డీ.కే 1,3 ఇంక్లైన్,గనిలో శనివారం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురువయ్య జీఎం(సేఫ్టీ)కార్పొరేట్,అర్.జి1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ వెర్షన్ 3.0 తయారీకి సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ వెర్షన్2.0లో సవరణలు, నవీకరణలు,చేర్పులు,తొలగింపుల కోసం సేఫ్టీ ప్లాన్స్ గురించి సమీక్షించారు.సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీకి గైడ్ లైన్‌లు, నియంత్రణ విధానాలను కఠినంగా అమలు చేయడం,రోడ్డు భద్రత హెల్మెట్‌లు, ఏ బి సి డి సిస్టమ్ (వైఖరి, ప్రవర్తన, సంస్కృతి) గురించి కూడా చర్చించారు. క్రమశిక్షణ,ఉద్యోగులందరిలో భద్రతా సంస్కృతిని పెంపొందించడానికి మంచి పరిశ్రమ పద్ధతులు, సాధారణ ఆరోగ్యం,భద్రత,సంక్షేమం,రహదారి భద్రత హెల్మెట్,ఎస్ సి సి ఎల్ ప్రమాద గణాంకాలు, ప్రాణాంతకమైన,సహజ మరణాలు,సాధారణ మరణాలు (బయట) మొదలైనవాటిని కూడా చర్చించారు.అలాగే, జిఎం(సేఫ్టీ)కార్పొరేట్ అన్ని అమలుకర్తలు మానిటర్‌లను అన్ని నియమాలు,సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ విధానాలు,ఎస్ ఓ పి లను ఖచ్చితంగా పాటించాలని,అంతిమ లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు.శూన్య హాని,పిట్ మ్యాగజైన్ సర్ఫేస్ సబ్ స్టేషన్‌ను పరిశీలించారు. బి.సైదులు 1 గ్రూప్ ఏజెంట్, రామ్మూర్తి ఏరియా ఇంజనీర్,ఏ.ఓదెలు,ఇంజనీర్,డి.రమేష్ బాబు మేనేజర్.పి.శ్రీనివాసరావు-సేఫ్టీ ఆఫీసర్, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ టీమ్ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

## మల్లన్న రెండు నెలల హుండీ ఆదాయం 20 లక్షల పైచిలుకు..



ఓదెల/ పెద్దపల్లి మార్చి 30 (అక్షరం న్యూస్)

ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కి భక్తులు సమర్పించిన ఉండి ఆదాయం రెండు లక్షల పైచిలుకు స్థానిక వివరాలకు వెళ్తే పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రం శ్రీ ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం భక్తులు సమర్పించిన కానుకల ఉండిని దేవాదాయ ధర్మాదాయ శాఖ పెద్దపల్లి జిల్లా ఇన్స్పెక్టర్ పి సుజాత రెడ్డి ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థల సభ్యుల పాల్గొన్నారు భక్తులు స్వామి వారికి కానుకలుగా వేసిన ఆదాయం 20 లక్షల 9 వేల 533 వచ్చాయని ఇందులో ఎలాంటి మిశ్రమం బంగారం వెండి గాని రాలేదని ఆలయ ఈవో బి సదయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు రాపర్తి మల్లేష్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ ఆలయ అధికారులు దక్కన్ గ్రామీణ బ్యాంక్ అధికారులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు

# పరకాల నియోజకవర్గ కేంద్రంలో పత్రిక సమావేశం నిర్వహించినా మాజీ ఎమ్మెల్యే. చల్లా ధర్మారెడ్డి



హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్ :పరకాల నియోజకవర్గ కేంద్రంలోని ఎఫ్. జే గార్డెన్స్ లో శనివారం ఉదయం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.పరకాల బీఆర్ఎస్ కార్యకర్తలను,నేతలను కంటికి రెప్పలా కాపాడుకుంటాఅన్నివేళాల అండగా ఉంటాను.ఎవరూ ఆధైర్యపడవద్దు,ఎవరికి ఆధికారం శాశ్వతం కాదు. ఎవరెన్నికి అక్రమకేసులు పెట్టిన ..వేదించిన పార్టీలోనే ఉందామన్నాడు.వందరోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఇప్పటికే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజల తరపున ఎన్నికల హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పై కొట్లాడుదాం.పదేండ్లలో తెలంగాణలో ఏ ఒక్కరోజు రైతన్నల ఆత్మహత్యలు జరిగిన సంఘటనలు లేవు.మూడు నెలల్లోనే రైతన్నల ఆత్మహత్యలు, ఆటో డ్రైవర్స్ ఆత్మహత్యలు,నీళ్లు లేక పంటపోలాలు ఎండిపోతున్నాయి.పరిపాలనను గాలికి వదిలేసి బీఆర్ఎస్ నేతలను ఎమ్మెల్యేలను కొనేపనిలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం.తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు ప్రజలు అన్ని గమనిస్తున్నారు.పదేండ్లు అధికారాన్ని అనుభవించి..ఎమ్మెల్యేలుగా ఉండి ఇప్పుడు అధికార కాంక్షకోసం,పదవుల కోసం పార్టీలు మారుతున్నారు.ఏడాదిలోనే కాంగ్రెస్ లోనే సంక్షోభం ఏర్పడుతుందని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు అన్నాడు.ప్రజల సమస్యలను గాలికొదిలేసి బీఆర్ఎస్ నేతలపై,కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేదించడమే పనిగా పెట్టుకున్నారు.పదేండ్లలో మేము ప్రజలకోసం తప్పా ప్రతిపక్ష పార్టీల నేతలను కానీ కార్యకర్తలను కానీ వేధించిన సంఘటనలు లేవు.పదేండ్లలో ప్రతి ఇంటికి తాగునీళ్లు,ప్రతి ఎకరాకు సాగునీళ్లు,కళ్యాణ లక్ష్మీ,రైతుబంధు కింద ఎకరాకు పదివేలు ఇచ్చాము. ఆసుపత్రులు జిల్లా కలెక్టర్ కార్యాలయాలను మెడికల్ కాలేజీలను నిర్మించాము. పదేండ్లలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దితే కాంగ్రెస్ మాత్రం మూడు నెలల్లోనే దిగజార్చింది.స్థానిక ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గంలో మంజూరు అయిన రోడ్లన్నీ రద్దుచేశాడు అన్నాడు.ఎమ్మెల్యే గారికి చిత్తశుద్ధి ఉంటే 100 పడకల హాస్పిటల్ నిర్మాణం పూర్తి చెయ్యండి.మంజూరైన రోడ్ల పనులు ప్రారంభించండి.ఎండిపోతున్న పంటపొలాలకు నీరు అందించండి.పార్టీని వీడిన వారితో మనకు నష్టం ఏమీలేదు.పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు,కార్యకర్తలు ఎవరూ ఆధైర్యపడకండి..జెండా మోసే ప్రతి కార్యకర్తలు నేను అండగా ఉంటాను.పదేండ్లు అధికారంలో ఉన్నాము..ఏడాది లేకపోతే ఏమి కాదు అన్నాడు.మీకు ఏ కష్టమొచ్చిన నేను అందుబాటులో ఉంటాను,అన్ని విధాలుగా తోడుంటాను అన్నాడు.మాది రాజకీయ కుటుంబం కాదు.నేను పదవులకోసమో,అధికారంకోసమో రాజకీయాల్లోకి రాలేదు.నేను ప్రజల కోసం,ప్రజల సంక్షేమం కోసం వచ్చాను.మీతో ఉంటాను..మీమధ్యలో ఉంటాను.. ధైర్యన్నిచ్చాడు.నేను పార్టీ మారుతున్నానని కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారు.. అలాంటివి మానుకోవాలని హెచ్చరించాడు.తెలంగాణ తెచ్చిన నాయకులు కేసీఆర్ వెంట ఉంటా,పార్టీ మారాల్సిన అవసరం నాకు లేదు. బి.ఆర్ ఎస్ పార్టీని వీడిన వారే పచ్చాత్తాప పడే రోజులు దగ్గరే ఉన్నాయన్నాడు.

## పదవి విరమణ పొందుతున్న వారిని సన్మానించిన -జీఎం చింతల శ్రీనివాస్...



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 30/అక్షరం న్యూస్:

రామగుండం ఏరియా1 జీఎం కార్యాలయం సివిల్ క్వాలిటి నందు పని చేసి శనివారం పదవి విరమణ పొందుతున్న పోట్లూరి శ్రీనివాస్ రావు,జే.ఆర్ ఇంజనీరు,సివిల్ క్వాలిటి ని రామగుండం ఏరియా -1 జీఎం కార్యాలయంలో జీఎం చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా పూలమాలలు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందారని,పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని,వారి శేష జీవితం సుఖ శాంతులతో,ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు.అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, ఏజీఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎఐటియుసి ప్రతినిది పద్మ, సిఎంఒఏఐ జనరల్ సెక్రటరి కోలా మల్లేష్, సీనియర్ పిఒ హనుమంత రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ నీటి వ్యాపారాలపై అధికారుల కొరడా





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 30/ అక్షరం న్యూస్ : అక్రమ నీటి వ్యాపారస్తులపై అధికారులు కొరడా ఝులుపించారు. గత కొన్నేళ్లుగా ఖానాపూర్, వట్టినాగులపల్లి గ్రామాల్లో వందలకొద్దీ ట్యాంకర్‌ల నీటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న వాటిని గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఇటీవల పెరిగిన ఎండల నేపథ్యంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో మంచినీటి కొరత సమస్య తలెత్తుతుంది. దీంతో స్థానికంగా ప్రజలు కనీసం మంచినీటిని పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన శనివారం స్పందించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో 25 అక్రమ బోరుబావులను, నీటి నిల్వ సంపులను జేసీబీలతో కూల్చివేశారు. ఈ బోరుబావుల గుండానే నీటిని నిల్వచేసి విక్రయాలు చేపడుతున్నారని అధికారులు వివరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో అక్రమ నీటి వ్యాపారం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఐ సురేష్, ఆర్.ఐ విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

**సేవా దృక్పథం పెంపొందించడమే జీసస్ బోధన. రామగుండం ఎమ్మెల్యే.**



గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి మార్చి 30 అక్షరం న్యూస్:-

రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో భాగంగా పాస్టర్స్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ర్యాలీ కార్యక్రమంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి రామగుండం కార్పోరేషన్ మున్సిపల్ ఆఫీస్ వరకు మొదలైన జీసస్ ఫర్ రన్ యాత్రలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ జీసస్ ప్రవచనాలు చాలా పవిత్రమైనవని సేవ నిరతిని త్యాగాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన భగవత్ స్వరూపులు జీసస్ అని రామగుండం నియోజక వర్గంలో విద్యార్థులకు మహిళలకు ఏవైనా ఆకతాయిల వల్ల ఇబ్బందులు ఎదురైతే నాకు గాని పోలీసు వారికి గాని సమాచారం ఇవ్వమని అలాగే రామగుండం పట్టణ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ప్రజాసేవకే కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో యేసు సోదరులతో పాటు పాస్టర్స్ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు అధ్యక్షులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సభలకు తరలి రండి.. దేవుని ఆశీర్వాదాలు పొందండి...




### ఏప్రిల్ 1,2,3 తేదీల్లో వినోభా నగర్ లో రాజ్యసవార్త పండుగ...

ఖమ్మం/ వైరా మార్చి 30 (అక్షరంన్యూస్)

జూలూరుపాడు మండలంలోని వినోబా నగర్ గ్రామంలో సృష్టికర్త యేసుక్రీస్తు రాజ్యసవార్త పండుగలు ఏప్రిల్ 1, 2, 3 తేదీల్లో ఏర్పాటు చేసినట్లు గ్రామ సంఘ కాపరి బ్రదర్ యం. అజయ్ బాబు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు రాజ్యసవార్త పండుగలు ఉంటాయని వెల్లడించారు. ఈ పండుగల్లో భాగంగా వాక్యోపదేశం చేసేందుకు తల్లాడ నుండి పాస్టర్ ఎం పరంజ్యోతి, ఫాస్టర్ యం. కన్నబాబు, మణుగూరు నుండి పాస్టర్ శ్యామ్ పాల్ హాజరవుతారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో జరిగే ఈ పండుగలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రంజిత్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 30/ అక్షరం న్యూస్ : రాజేంద్ర నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ముజిబ్ ఖాన్ ఆధ్వర్యంలో శివరంపల్లి ఏస్ వై ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, మణికొండ ఛైర్మన్ కస్తూరీ నరేందర్ పాల్గొన్నారు. ఎంపీ రంజిత్ రెడ్డికి టోపీని మైనారిటీ నాయకులు అలంకరించారు. ఇఫ్తార్ విందులో మైనారిటీ నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రంజాన్ మాసంలో హిందువులు, ముస్లింలు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని గంగా జమున తేహిజిబ్ ను పాటిస్తున్నారని అన్నారు.

## ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 30 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అల్లా దీవెనలు అందరిపై ఉండాలని ముస్లిం మత పెద్దలు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ రంజాన్ నెలలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. విందులో ఎంపిటిసిలు మహబూబ్ అలీ, జక్కుల అనిల్, అంబాల రాజ్ కుమార్, చిట్కూరి అనిల్, రంగు మణిదీప్, రత్నగిరి గ్రామస్తులు గుండెలి చంద్రయ్య, జాన ప్రవీణ్,మల్లయ్య, భీమదేవరపల్లి పాత్రికేయ మిత్రులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్త చర్యలు తీసుకోవాలి : నవయువ యూత్‌క్లబ్ సభ్యులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 30/ అక్షరం న్యూస్ : పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గానగర్ నుంచి ఆరాంఘర్ వరకు రోడ్డు సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని నవయువ యూత్‌క్లబ్ అద్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాద్యక్షులు రమేష్ రెడ్డి, ఆర్జున్, శ్రీనులు రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిఐ కిరణ్ కుమార్ ను కోరారు. ఈ మేరకు శనివారం వారు ఇన్‌స్పెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబుల్ రెడ్డి నగర్, మార్కండేయ నగర్ రద్దీగా ఉండటం, ఉదయం నుంచి సాయంత్రం వరకు రాకపోకలు సాగించే వారు వేల సంఖ్యలో ఉంటారన్నారు. అయితే దుర్గానగర్ నుంచి ఆరాంఘర్ వరకు వెళ్లే రోడ్డుపై రోడ్డు సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రమాదాల భారీన పడుతున్నారన్నారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు.

## ఎమ్మెల్యే రాగమయిని సన్మానించిన బాబురావు..



ఖమ్మం/ తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్సకట్ల బాబురావు ఇంట్లో తేనేటి విందు ఆరగించారు. ఆయన ఎమ్మెల్యేను, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, కాపా సుధాకర్, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, దగ్గుల నాగిరెడ్డి, వడ్డే రామారావు, పాల్గొన్నారు.

# బొడ్రాయి గ్రామదేవతల ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్





**రామగుండం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి,**

**గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్న రామగుండం ఎమ్మెల్యే.**

గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి మార్చి 30 అక్షరం న్యూస్:–

రామగుండం కార్పొరేషన్ లోని ఒకటవ డివిజన్ విలేజ్ రామగుండంలో శనివారం గ్రామ ప్రజల సహాయ సహకారాలతో గ్రామదేవతల విగ్రహా ప్రాణ ప్రతిష్ట తో పాటు బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.వేద పండితులు మురళీ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాల అనంతరం పూర్ణకుంభం గ్రామ దేవతల విగ్రహాలకు,ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ నా వంతు గా ఉడుత భక్తిగా మీలో నేనొక్కడిగా మీతో పాటు 25 వేల రూపాయలు కమిటీ వారికి అందజేస్తున్నానని గ్రామదేవతలైన శ్రీలక్ష్మి శ్రీ భూలక్ష్మి అమ్మవార్ల కరుణా కటాక్షాలు రామగుండం ప్రజలపై ఎల్లవేళలాఉండాలని వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలనిరామగుండం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని అనంతరం రామగుండం ఒకటవ డివిజన్లో పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులు నాలా పనుల విషయమై రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిపిస్తానని రామగుండం ప్రజల అభివృద్ధికి నిరంతరం కార్యసాధకునిలాగా అవిశ్రాంత కృషి చేస్తూనే ఉంటానని నన్ను అఖండ భారీ మెజారిటీతో గెలిపించిన రామగుండం ప్రజల రుణం తీర్చుకోలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, పాతిపెల్లి ఎల్లయ్య, ముందాం శ్రీనివాస్ లతో పాటు టౌన్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్,ఫిషరీష్ చైర్మన్ పల్లికొండ రాజేష్, డివిజన్ అధ్యక్షులు బొద్దుల శంకర్,సాదు రమేష్, ప్రేమ్ కుమార్, ఈదునూరి నర్సింగ్, బద్రిరాజు డివిజన్ పెద్ద మనుషులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మీ పదవులకు రాజీనామా చేసి వేరే పార్టీలోకి వెళ్ళండి

**-బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్**




రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 30 (అక్షరం న్యూస్): స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాజ్యసభ సభ్యుడు కేశవ రావులకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదవులు ఇస్తే పార్టీకి నమ్మకద్రోహం చేసి వేరే పార్టీలోకి వెళ్తారా అంటు బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర రవి గౌడ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా రవి గౌడ్ సిరిసిల్ల తెలంగాణ భవన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడియం శ్రీహరి, కేశవరావు లకు నైతిక విలువలు ఉంటే బిఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచిన పదవులకు రాజీనామా చేసి మరో పార్టీలోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈరోజు పార్టీని విడిచి వేరే పార్టీకి వెళుతున్నారు మీకు దమ్ము ధైర్యం ఉంటే ముందు పదవులకు రాజీనామా చేసి వేరే పార్టీలోకి వెళ్లాలని అన్నారు. మీరూ ఏఎండకు ఆ గొడుగు పడుతూ మీ అవసరాలకొరకు, మీ ఆస్తులను కాపాడుకోవడానికి పార్టీ మారుతున్నారే తప్ప ప్రజలకోసం కాదని ఎద్దేవ చేశారు. ప్రజలు మిమ్ములను నమ్మి ఓటు వేసి గెలిచింది బిఆర్ఎస్ పార్టీనీ చూసే గెలిపించారే తప్ప మిమ్మల్ని చూచి కాదని గుర్తు చేశారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ వీడడం సరైనది కాదని అన్నారు. మీలాంటి వారు అవసరాలకు పార్టీ లో ఉండడం కంటే పార్టీ వీడిందే మంచిదని అన్నారు. మేము యువత, విద్యార్థులు బిఆర్ఎస్ అధినేత కేసిఆర్, కేటీఆర్ వెంట ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పోతర్ల వంశీ, రుద్రవేణి ధనుష్, నడిమెట్ల సందీప్, కోడం వెంకటేష్, ఒగ్గు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయనగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 30/ అక్షరం న్యూస్ : ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కాంగ్రెస్ నేత నాగుల నరేందర్ అన్నారు. శనివారం అభ్యుదయ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ప్రముఖ పర్యావరణ, సామాజిక వేత్త నరేందర్ బాబు ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సన్‌సిటీలోని షాలిని హాస్పిటల్ డాక్టర్ షాలిని తన సిబ్బందితో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత నాగుల నరేందర్ మాట్లాడుతూ ప్రజలు తమ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ షాలిని మాట్లాడుతూ అత్యాధునిక నూతన పరికరాలు తమ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని, తీవ్రమ్కైన కంటి సమస్య ఉన్న వారు హాస్పిటల్ విజిట్ చేసి సులభమైన ధరలకు ట్రీట్‌మెంట్ చేయించుకోవాలని అన్నారు. హైదర్‌షాకోట్‌లో గల థైరోకేర్ డయాగ్నస్టిక్ సెంటర్ సిబ్బంధి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. సుమారు అరవై మంది ఈ ఉచిత వైద్య సేవలను పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రమణారావు, రామలింగం, మల్లికార్జున్, మోహన్, వంశీ, క్రాంతి, సామాజిక వేత్త నరేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నామ ఖమ్మం జిల్లా పర్యటన...

**పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పంట పొలాల పరిశీలన..**



ఖమ్మం/ తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,

నాయకులతో కలిసి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది.

ఉదయం 10.గంటలకు పాలేరు జలాశయ సందర్సన, 11 గంటలకు నేలకొండపల్లి మండలం లో ఎండిపోయిన పంటల సందర్శించి, పరిశీలిస్తారు. 12 గంటలకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే మీడియా సమావేశం లో నామ పాల్గొంటారు.ఈ కార్యకక్రమాల్లో రాజ్యసభ సభ్యులు శ వద్దిరాజు రవిచంద్ర , మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ , మాజీ శాసనసభ్యులు, జిల్లా నాయకులు పాల్గొంటారని క్యాంప్ కార్యాలయం పేర్కొంది.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి :ఆర్డీవో వెంకట్‌రెడ్డి




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 30/ అక్షరం న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలు 2024 లో భాగంగా ఎలక్షన్ కమిషన్ వారి అదేశాల మేరకు ఓటు శాతం పెంచుటకు స్వీప్ యాక్టివిటి ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీవో వెంకట్‌రెడ్డి శనివారం ఉదయం డైరీఫాం సిగ్నల్ నుంచి రాజేంద్రనగర్ వరకు 5 కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు వేసి సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. ఓటు వేసే రోజును సెలవు రోజులా కాకుండా మన పాలకులను ఎంచుకునే గొప్ప అంశంగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్, మెప్మా రంగారెడ్డి జిల్లా ఏఓ జ్ఞానేశ్వర్, శ్రీలత, సూర్యారావు, మునిసిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, వెటర్నరీ కాలేజ్ ప్రొఫెసర్లు, విద్యార్థులు, రెవెన్యూ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా గొర్ల లింగయ్య..



హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 30(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ అరేపల్లి యాదవ సంఘం బాడీ ఎలక్షన్స్ నిర్వహించగా అధ్యక్షులుగా గొర్ల లింగయ్య యాదవ్ 19ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. శనివారం రోజున యాదవ సంఘం కార్యవర్గం మరియు సభ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి యాదవ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు.అలాగే సంఘం ఉపాధ్యక్షులుగా కాషబోయిన అశోక్ 15ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు.సహాయ కార్యదర్శిగా పోతరబోయిన రవి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.ప్రధానకార్యదర్శి గా దోంతరబోయిన హరీష్, కోశాధికారిగా దోంతరబోయిన సాంబరాజు గెలుపొందారు..మిగతా కార్యవర్గ సభ్యులుగా ఎల్లయ్య, తిరుమలేష్, పరశు రాం ,సాంబరాజు,రమేష్,శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సహకార రంగం బలోపేతం కావాలి

**రైతులను ఆదుకునేలా కమిటీల ఏర్పాటు**

**దుబారాను అరికట్టకపోతే ఖజానాపై భారం**

హైదరాబాద్,మార్చి30 (అక్షరం న్యూస్)

సహకార వ్యవస్థలో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారరంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలులగా నిలిచాయి. దీనిని ప్రకటించినప్పుడు ఆనాటి సిఎం సిఎం కెసిఆర్ ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు. రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు

కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా దానికి నాటి ఛైర్మన్‌గా, నేడు ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వరరెడ్డి ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సమన్వయ సమితులు ఉత్సవ విగ్రహాల్లా మారాయి కనుకనే రైతులపై కేంద్రంతో పోరాడుతున్నారు. తెలంగాణకు సంబంధించి రైతువిధానాలు రూపొందించడంలో ఈ సమితి పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధులు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రతైఉబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భావన కలిగించాలి. గత పదేళ్లలో తీసుకున్న చర్యలు మేలుచేసేవిగా లేవనే చెప్పాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించుకోగలుగుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుబంధు, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. పోరంబోకు భూములున్న వారికి రైతుబంధు పేరుతో లక్షల్లో జమ చేసారు. దీనిపై సమీక్షించాలి. ఇలా డబ్బు వృధాను అరికట్టాలి. వ్యవసాయం చేస్తున్నారా లేదా.. ఆ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. చివరి గింజవరకు ధాన్యం కొంటామన్న ప్రకటనకు కట్టుబడి విస్తృత ఏర్పాట్లు చేయాలి. తెలంగాణలో చేపట్టిన రైతుబంధు పథకం ఎంతగా దుర్వినియోగం అయ్యిందో చూశాం. దీనిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు. వారికి అందించిన పెట్టుబడి ప్రోత్సాహకం అన్నది వారిలో భరోసా కల్పించేదిగా మాత్రమే ఉండాలి. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన రైతుబంధు పథకం కేవలం ఓట్ల పథకంలా మారింది. చెరువుల పునురుద్దరణ కార్యక్రమాలు డొల్ల అని తేలాయి.

# రేవంత్‌పై వసూళ్ల ఆరోపణలు

**బంజారాహిల్స్‌లో కెటిఆర్‌పై క్రిమినల్ కేసు**

హైదరాబాద్,మార్చి30( (అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. సీఎం రేవంత్ రెడ్డి రూ. 2500 కోట్లు వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ పోలీసులకు కాంగ్రెస్ నేత బత్తిన శ్రీనివాస్ రావు ఫిర్యాదు చేశారు. అయితే హనుమకొండ పోలీసులు ఆ కేసును బంజారా హిల్స్ స్టేషన్‌కు అక్కడి పోలీసులు బదిలీ చేశారు. కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసులు ఐపీసీ 504,505(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన సికింద్రాబాద్ లోక్?సభ నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? బీజేపీ ప్రభుత్వమా? అని అర్థం కావడం లేదన్నారు. సామంత రాజులా రేవంత్ ఢిల్లీకి రూ.2500 కోట్లు కప్పం కట్టారని ఆరోపించారు. దీనికోసం ఆయన అందరినీ బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి.

## సీసీకెమెరాల ఏర్పాటుతో నేరాల గుర్తింపు

**పట్టణాల్లో ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సాహం**

హైదరాబాద్,మార్చి30 (అక్షరం న్యూస్)

శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. దీంతో పోలీసులు వీటిని ఏర్పాటు చేసేందుకు ఎక్కడిక్కడ ప్రోత్సహిస్తున్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సంఘాలను పిలిచి మాట్లాడుతున్నారు. ఓ మోస్తరు పట్టణంలో ఇప్పుడు వీటి ఏర్పాటు సాగుతోంది. 33 జిల్లాల కేంద్రాలతో పాటు చోటమోటా పట్టణాల్లో కూడా వీటి ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నారు. స్థానికంగా ఉన్న వ్యాపారులను ఇతరలను పిలిచి మాట్లాడుతున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని పోలీస్ అధికారులు కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయి.

## బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

- **కాంగ్రెస్ ఖాతాలో పడ్డ కామారెడ్డి మున్సిపాలిటీ**

కామారెడ్డి,మార్చి30( (అక్షరం న్యూస్)

తెలంగాణలో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఓ వైపు సీనియర్లు పార్టీని వీడుతుంటే.. మరోవైపు స్థానిక సంస్థల్లో ఆ పార్టీ మరింత బలహీనపడుతుంది. తాజాగా కామారెడ్డి బీఆర్ఎస్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆమె ఛైర్ పర్సన్ పదవి కోల్పోయారు. కామారెడ్డి కొత్త మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా కాంగ్రెస్ కౌన్సిలర్ గడ్డం ఇందుప్రియ ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవిపై సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు చేశారు. అవిశ్వాసానికి పరోక్షంగా 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు సహకరించారు. మొత్తం 49 మంది కౌన్సిలర్లకు గానూ, కాంగ్రెస్‌కు 27, బిఆర్ఎస్‌కు 16, బీజేపీకి ఆరుగురు ఉన్నారు. అవిశ్వాస తీర్మానం సమయంలో కోరం సరిపోక పోవడంతో కాంగ్రెస్ కు అనుకూలంగా 9మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరయ్యారు. బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న ఈ 9మంది కౌన్సిలర్లు ప్రత్యేక క్యాంపు నుంచి నేరుగా సమావేశానికి హాజరయ్యారు. బలపరీక్షలో జాహ్నవిని ఓడించడానికి ముందుగానే స్కెచ్ వేయగా.. వీరికి బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్య నేత అండగా నిలిచినట్లు తెలుస్తోంది. అవిశ్వాసానికి అనుకూలంగా 27 మంది చేతులు ఎత్తడంతో తీర్మానం నెగ్గింది. దీంతో కొత్త ఛైర్మన్‌గా గడ్డం ఇందుప్రియను ఎన్నుకున్నారు. బీజేపీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాలేదు. ఇందుప్రియ కామారెడ్డి 8వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. ఆమె అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయం బయట టపాసులు కాల్చి స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# గులాబీ బాస్‌కు వరుస షాక్‌లు

- **కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి**
- **మాజీ ఎమ్మెల్సీ పురణం సతీష్**
- **గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్న అంబర్‌పేట ఎమ్మెల్యే**

హైదరాబాద్,మార్చి30((అక్షరం న్యూస్)



గులాబీ బాస్ కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. గేట్లు ఓపెన్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల తర్వాత.. బీఆర్ఎస్ నేతలు హస్తం పార్టీలోకి క్యూ కడుతున్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ వెంట నడిచిన నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీల్లో చేరుతున్నారు. ఇప్పటికే కే కేశవరావు, కడియం శ్రీహరి వంటి వారు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పగా.. తాజాగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కారు పార్టీని వీడతారంటూ ప్రచారం జరుగుతోంది. ఇలా లోక్ సభ ఎన్నికల వేళ బిఆర్ఎస్ గట్టి షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ మేయర్ జి.విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. దీపాదాస్ మున్షీ సమక్షంలో మాఎ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, భారాస స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కూడా హస్తం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. త్వరలోనే వీరు పార్టీలో చేరనున్నట్లు సమాచారం. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికలు పోరుగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హస్తం కండువా కప్పి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్.. దీపాదాస్ మున్షి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ జాయిన్ అయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ కె కేశవరావు కూడా రోజు కాంగ్రెస్ లో చేరనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ను వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇక, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా పార్టీకి గుడ్ బై చెప్పనున్నారు. కడియం కూతరు వరంగల్ బీఆర్ఎస్ ఎంపీగా పోటీ చేయలేనని తప్పుకున్న సంగతి తెలసిందే. ఇకపోతే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కువమంది గెలిచారు. దీంతో గ్రేటర్ పరిధిలో ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం ద్వారా రానున్న లోక్‌సభతో పాటు.. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందచ్చనే అంచనాలో హస్తం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. కీసరలోని ఓ ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గం నేతలతో కాలేరు వెంకటేశ్ ఆదివారం సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.

## జ్యోతిష్మతి అటానమస్ కళాశాలలో “ఉత్సవ్-2024” వార్షికోత్సవ వేడుకలు

**ఉల్లాసంగా... ఉత్సాహంగా.. సాగిన వేడుకలు**






కరీంనగర్, తిమ్మాపూర్ మర్చి 30 (అక్షరం న్యూస్) తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి అటానమస్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం “ఉత్సవ్- 2024” పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఫెన్స్ రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ గౌట్ ఆఫ్ ఇండియా (డిఆర్ ఎంఎల్) మాజీ డైరెక్టర్ డాక్టర్ జి. మధుసూదన్ రెడ్డి, వరంగల్ చీఫ్ ఇన్వెస్టిగేటర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐ టి సి అకాడమీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) సిఎస్సి విభాగం ప్రొఫెసర్ ఆర్. బి. వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతిష్మతి అటానమస్ కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నికల్, నాన్ టెక్నికల్ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికి అనుగుణంగా పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధన రంగంలో రాణించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కంపెనీలు స్థాపించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలని కోరారు. తమ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా కళాశాలను నడుపుతున్నట్లు జ్యోతిష్మతి అటానమస్ కళాశాలల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు అన్నారు. అందుకోసం కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథులను శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి, ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్. రావు, అకాడమీ ఆడిట్ డీన్ డాక్టర్ పీకే. వైశాలి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ పి. సంపత్ రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి హుండీ లెక్కింపు...



కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 30 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ సహిత లక్ష్మీ నృసింహ స్వామి వారి జాతర మహోత్సవాలు ఈ నెల 16వ తేదిన ప్రారంభమై 28 తేది వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం జాతర ముగియడంతో శనివారం ఉదయం ఆలయ ప్రాంగణంలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల హుండీ లెక్కింపును అలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బండారుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.....నల్లగొండ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతరలో సుమారు 50,000 మందికి పైగా భక్తులు స్వామిని దర్శించుకున్నారని, హుండీ లెక్కింపులో హుండీ ఆదాయం 8,63,072,దుకాణాల వేలం ద్వారా 5,72,000 మొత్తం 16 లక్షల 58,000 ఆదాయం వచ్చిందని జాతర విజయవంతం కావడానికి కృషిచేసిన పోలీస్, వైద్య, విద్యుత్, గ్రామపంచాయతీ సిబ్బందికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.దేవాలయ అభివృద్ధి మరింత జరగే విధంగా ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారుపల్లి లక్ష్మణ్,ఈఓ, వుడుతల వెంకన్న,ఆలయ కమిటీ సభ్యులు గాజుల అంజయ్య బూత్కూరి శ్రీనివాస్ కందుకూరి లక్ష్మి రాజు చారి జినుక శ్రీనివాస్ కవంపల్లి మహేష్ గోలి లక్ష్మి నరసయ్య, రాములు స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సిందీప్ కిషన్ కొత్త మూవీ వైబ్




హైదరాబాద్,మార్చి30 (అక్షరం న్యూస్)

'ఊరుపేరు భైరవకోన' సినిమాతో ఈ ఏడాది హిట్ కొట్టాడు టాలీవుడ్ హీరో సందీప్ కిషన్. వి.ఐ.ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఫిబ్రవరి 16న విడుదలై రూ.40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు సందీప్. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', మిషన్ ఇంపాసిబుల్' లాంటి సూపర్ హిట్ సినిమాలు తీసిన స్వరుప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమాకు వైబ్ అని టైటిల్ పెట్టాగా.. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. వైబ్ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఫ్రెండ్షిప్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. మనం చాలా మందిని కలుస్తాము, కొంతమందిని ,మర్చిపోతాం, కొంతమందిని గుర్తుంచుకుంటాం, కొంతమంది కోసం మాత్రమే పోరాడతాం. కొంతమంది స్నేహితులు మాత్రం నీ కోసం ÷ట్ చేయడానికి రెడీగా ఉంటారు అంటూ ఈ పోస్టర్ కింద మేకర్స్ రాసుకోచ్చారు. ఇక ఈ సినిమాను మళ్ళీరావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద.. లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నాడు.

# నితిన్, వెంకీ కుడుముల కాంబో


## బర్త్‌డే సందర్భంగా పోస్టర్ విడుదల





హైదరాబాద్,మార్చి30 (అక్షరం న్యూస్)

టాలీవుడ్ హీరో నితిన్, వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే నితిన్ పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపారు మేకర్స్. ఈ సినిమా నుంచి నితిన్‌కు బర్త్‌డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్‌లో నితిన్ కమాండర్ గెటప్‌లో మాస్ లుక్‌లో అలరిస్తున్నాడు. అయితే నితిన్ ఈ సినిమాలో దొంగగా కనిపించబోతున్నాడు. నటకిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# హనుమాన్ చిత్రం ఓ అద్భుతం





(అక్షరం న్యూస్)ఈ ఏడాది సంక్రాంతి బరిలో విజేతగా నిలిచి అద్భుతమైన వసూళ్లు సాధించిన 'హనుమాన్' చిత్రంపై రచయిత పరుచూరి గోపాలకృష్ణ ప్రశంసలు కురింపించారు. చిత్రంలో పాలాళభైరవి ప్రభావం ఉందని అన్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా తెరకెక్కిన ఈ సినిమాలో ఓపెనింగ్ సన్నివేశంలోని ట్విస్ట్‌ను చివర్లో చూపించారని.. దాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. 'హనుమాన్'ను చక్కగా తెరకెక్కించారు. ఆయన గొప్ప దైవభక్తుడు. అలాంటి ఆయన సాయంతోనే రాముడు.. సీతమ్మను లంక నుంచి విడిపించుకున్నాడు. ఈ సినిమా చూసేటప్పుడు పురాణాలన్నీ మన మనసులో మెదులుతూ ఉంటాయి. ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'పాతాళభైరవి' స్ఫూర్తి ఇందులో కొన్ని పాత్రల్లో కనిపించింది. ఆ సినిమా స్ఫూర్తితో రూపొందించిన హనుమంతుడి కథే 'హనుమాన్'. చిన్న పిల్లాడు పెద్ద విలన్‌లను పడగొట్టినట్లు చూపించడం బాగుండదు కాబట్టి ఆ అబ్బాయికి దైవశక్తి తోడున్నట్లు చూపించారు.'పాతాళభైరవి' సినిమాను ఎన్టీఆర్‌తో తీయడానికి అందరూ భయపడ్డారు. కానీ, ఇప్పుడు 'హనుమాన్'ను తేజ సజ్జాతో తీసేందుకు ప్రశాంత్‌వర్మ భయపడలేదు. అతడి ధైర్యానికి హ్యాట్సాఫ్. తన స్క్రీన్‌ప్లేపై అంత నమ్మకం పెట్టుకున్నారు. ఓపెనింగ్‌లో హీరోను చిలిపి పనులు చేసే కుర్రాడిలా చూపించడం దర్శకుడి తెలివితేటలకు నిదర్శనం. ఒక సన్నివేశంలో హీరో తన చేతులతో కొండను ఎత్తుతాడు.. అప్పుడు గోవర్ధన గిరి ఎత్తిన శ్రీకృష్ణుడిలా కనిపిస్తాడు. కొండంత బలమున్న ఈ సినిమా కథను కూడా తేజసజ్జా తన భుజాలపై వేసుకున్నాడు. అతడిని ప్రశాంత్ వర్మ విజయంవైపు నడిపించారు. ఈ సినిమా క్రెడిట్స్ ఎక్కువ శాతం దర్శకుడికే వెళ్తాయి. పురాణాల్లోని పాత్రలన్నీ మన మనసుల్లో నిండిపోయాయి. వాటిని మనమంతా విశ్వసిస్తాం. ఆ విశ్వాసమే ప్రశాంత్ వర్మ 'హనుమాన్' తీయడానికి కారణమైంది. ఆయన్ని నమ్మిన నిర్మాతలను కూడా మెచ్చుకోవాలి. సినిమా విజయం అందులోని సన్నివేశాలపై ఆధారపడి ఉంటుంది. ఏ సీన్ తర్వాత ఏది రావాలనేది తెలిసి ఉండాలి. లేదంటే కష్టం. ఇందులోని ఎన్నో సన్నివేశాలను దర్శకుడు తెలివిగా ముగించారు. అక్కాతమ్ముళ్ల అనుబంధం కూడా అద్భుతం. అక్క పాత్రకు ఇచ్చిన ముగింపు నేను ఊహించలేదు.

# ఆటవిడుపు



## విదేశాలకు వెళ్లిన రామ్‌చరణ్

(అక్షరం న్యూస్)

తెలుగు చిత్ర పరిశ్రమకి కూడా వేసవి తాపం బాగా ఎక్కువైంది. అందుకే కథానాయకులు అందరూ ఈ వేసవి తాపం తట్టుకోవటానికి విదేశాలు విశ్రాంతి కోసం వెళుతున్నారు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా అదే దారిలో విదేశాలకి తన స్పెషల్ విమానంలో బయలుదేరారు. ఇదే విషయాన్ని అతను తన చిత్రం ద్వారా చెప్పారు. తనకున్న ప్రత్యేక విమానంలో తన సీటుపై తన పెట్ డాగ్ కూర్చుని ఉంటే, రామ్ చరణ్ అదే సీటు అంచున కూర్చొని బయటకి చూస్తున్నారు ఆ చిత్రంలో. 27న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రామ్ చరణ్ ఆరోజు ఎంతో బిజీగా గడిపారు. అదేరోజు తెల్లవారుజామున తిరుపతి వెళ్లి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కుటుంబంతో సహా దర్శనం చేసుకొని అదే రోజు ఉదయం హైదరాబాదు చేరుకున్నారు. ఇక అక్కడ నుండి అభిమానులు రామ్ చరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి విచ్చేస్తూనే వున్నారు.అంతకు ముందు రామ్ చరణ్, శంకర్ దర్శకత్వంలో వస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా విశాఖపట్నంలో చిత్రీకరణలో పాల్గొన్నారు. ఇలా వరసగా తీరిక లేకుండా పని చేస్తూ ఇప్పుడు చిత్రీకరణకు కొంత విరామం ప్రకటించి విశ్రాంతి కోసమని విదేశాలకి పయనం అయ్యారు. రామ్ చరణ్ థాయిలాండ్ వెళుతున్నట్టుగా తెలిసింది. శంకర్ తో చేస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా ఇప్పటికే బాగా ఆలస్యం అయిందని అంటున్నారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాత. అయితే రామ్ చరణ్ కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొని తిరిగి వచ్చి ఆ సినిమా చిత్రీకరణ పూర్తయ్యేవరకు పాల్గొంటారని తెలిసింది. తరువాత రామ్ చరణ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో చెయ్యవలసిన సినిమా చిత్రీకరణలో పాల్గొంటారు.




# కలియుగం పట్టణంలో నిన్న విడుదల

## ఒక్కరోజులోనే నిలుపుదల

మెట్రో ఉదయం నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ,ఆయుషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'కలియుగం పట్టణంలో' . కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, దర్శకత్వం రమాకాంత్ రెడ్డి . డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు నిర్మించిన ఈ చిత్రం మార్చి 29న విడుదల అంటూ అధికారికంగా ప్రకటించి.. చెప్పిన తేదీకే సినిమాను విడుదల చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో శుక్రవారం విడుదలై మంచి ప్రశంసలను అందుకున్న ఈ చిత్రాన్ని మేకర్స్ ఆపేశారు. మళ్లీ త్వరలోనే గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని ప్రకటించారు.కారణం ఏంటనేది తెలియలేదు కానీ.. మేకర్సే అధికారికంగా ఈ విషయాన్ని తెలియజేశారు. దీంతో.. ఇలా ఒక్కరోజు థియేటర్లలో ప్రదర్శించబడి.. ఆపేసిన చిత్రంగా ఈ 'కలియుగం పట్టణంలో' రికార్డ్ క్రియేట్ చేసింది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ చిత్రాన్ని నిలిపి వేస్తున్నామని.. మళ్లీ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాతలు అధికారిక ప్రకటన విడుదల చేశారు.

# అంపైర్‌తో పాంటింగ్, గంగూలీ వాగ్వాదం

(అక్షరం న్యూస్)

ఐపీఎల్ 2024లో భాగంగా.. రాజస్థాన్-ఢిల్లీ మధ్య గురువారం మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 184 పరుగులు చేసింది. రాజస్థాన్ తరుపున రియాన్ పరాగ్ (84) పరుగులు చేసి జట్టుకు స్కోరును అందించాడు. కాగా.. 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. రెండు బంతులు పడగానే ఢిల్లీ కోచ్ రికీ పాంటింగ్, క్రికెట్ డైరెక్టర్ సౌరవ్ గంగూలీ ఫోర్త్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగారు. దీంతో.. కాసేపు మ్యాచ్ ను నిలిపివేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. రాజస్థాన్ రోవ్‌మన్ పావెల్‌ను రంగంలోకి దించడంతో గందరగోళం ఏర్పడింది. డగౌట్‌లో ఉన్న పాంటింగ్ ఇది చూసి చేతులు పైకెత్తి అంపైర్ వైపు చూపించాడు. ఆ సమయంలో నాలుగో అంపైర్ పాంటింగ్ వద్దకు వెళ్లి పరిస్థితిని వివరిస్తూ కనిపించాడు. అంపైర్ పాంటింగ్‌కు నిబంధనలను వివరించేందుకు ప్రయత్నిస్తుండగా, గంగూలీ కూడా వచ్చి అంపైర్‌తో నిబంధనలను చర్చిస్తూ కనిపించాడు. నిజానికి.. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం గురించి పాంటింగ్ అయోమయంలో ఉన్నాడు. ఆతిథ్య జట్టు బట్లర్, షిమ్రాన్ హెట్మెయర్, ట్రెంట్ బౌల్ట్ రూపంలో ప్లేయింగ్ ఎలెవెన్‌లో ముగ్గురు విదేశీ ఆటగాళ్లను మాత్రమే ఉంచింది. ఈ క్రమంలో.. జట్టు ఒక విదేశీ ఆటగాడిని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉంచవచ్చు. రాజస్థాన్ రాయల్స్ కూడా అదే చేసింది. రాజస్థాన్ ఇంపాక్ట్ ప్లేయర్ నాంద్రే బెర్గర్. కానీ అతను ఫీల్డింగ్ కోసం రోవ్‌మన్ పావెల్‌ను రంగంలోకి దించింది. రియాన్ పరాగ్ స్థానంలో అతను ప్రత్యామ్నాయంగా వచ్చాడు. రాజస్థాన్ ఐదుగురు విదేశీ ఆటగాళ్లను రంగంలోకి దింపిందని పాంటింగ్ భావించాడు. దీనిపై తీవ్ర స్థాయిలో అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు.ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. మ్యాచ్ సమయంలో నలుగురు విదేశీ ఆటగాళ్లు ఒక జట్టులోని పదకొండు మందిలో ఆడవచ్చు. ఆ సమయంలో.. రాజస్థాన్ మ్యాచ్‌లో బర్గర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా చేర్చుకుంది. కానీ ఫీల్డ్‌కి ఫీల్డ్‌కి రాలేదు. అటువంటి పరిస్థితిలో ఫీల్డింగ్ సమయంలో ముగ్గురు విదేశీ ఆటగాళ్లు మాత్రమే మైదానంలో ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, ఢిల్లీ ఫీల్డింగ్ కోసం పావెల్‌ను మైదానంలోకి పిలిచింది. ఆ తర్వాత.. ఫోర్త్ అంపైర్ మదగోపాల్ కుప్పురాజ్ మళ్లీ పాంటింగ్‌కు టీమ్ షీట్ చూపించాడు. బర్గర్ ఒక ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చాడు.. పావెల్ కాదని చెప్పాడు. రాజస్థాన్ బర్గర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా తీసుకున్నప్పటికీ అతను గ్రౌండ్ లోకి రాలేదు. అప్పుడు రాజస్థాన్ తరపున ముగ్గురు విదేశీ ఫీల్డర్లు మాత్రమే రంగంలో ఉన్నారు

# అమెరికా క్రికెట్ జట్టులో హైదరాబాద్ అమ్మాయికి చోటు


(అక్షరం న్యూస్)

అమెరికా మహిళల జాతీయ క్రికెట్ జట్టులో హైదరాబాద్ కు చెందిన ఇమ్మడి సాన్వికి స్థానం లభించింది. యూఏఈలో జరగనున్న ప్రపంచ కప్ క్వాలిఫయర్స్ లో ఆమె అమెరికా జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. కాగా.. 2020లో యూత్ క్రికెట్ అసోసియేషన్ కాలిఫోర్నియా తరపున సాన్వి అరంగేట్రం చేసింది. సాన్వి రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్ ఆల్ రౌండర్. క్రికెట్ ఆడటం మొదలుపెట్టిన నాలుగేళ్లలోనే ఆమె జాతీయ జట్టుకు ఆడబోతోంది. ఇమ్మడి సాన్వి కుటుంబం సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండికి చెందినది. అయితే 1997లో అమెరికాకు వెళ్లిపోయిన సాన్వి ఫ్యామిలీ.. కాలిఫోర్నియా రాష్ట్రంలో సెటిలైంది. కాగా.. ఆమె తండ్రి రమేష్ ప్రస్తుతం సిస్కో సిస్టమ్స్ లో కన్సల్టెంట్ గా పని చేస్తున్నారు. సాన్వీ కూడా హైదరాబాద్ కే చెందిన ఐసీసీ లెవల్ 3 కోచ్ జగదీశ్ రెడ్డి కోచింగ్ లో శిక్షణ తీసుకుంది.2020లో సాన్వీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం ప్రారంభించింది. కాలిఫోర్నియాలోని సాన్ రామన్ యూత్ క్రికెట్ అసోసియేషన్ టీమ్ తరపున ఆడింది. ఆ తర్వాత ఎంఎల్‌సీ జూనియల్ లీగ్ లో కాలిఫోర్నియా అండర్ 15 జట్టుకు కెప్టెన్ గానూ వ్యవహరించింది. ఇదిలా ఉంటే.. సాన్వి సాన్ డీగో టీ20 టోర్నీలో 10 వికెట్లు సాధించింది. ఆ తర్వాత యూఎస్ నేషనల్ సెలక్షన్స్ టోర్నీలో 9 వికెట్లు తీసుకొని నేషనల్ టీమ్ కు సెలక్ట్ అయింది. కాగా.. సాన్వీ ఇప్పటి వరకూ మొత్తం 145 మ్యాచ్ లు ఆడి 819 పరుగులు చేసింది. అంతేకాకుండా 77 వికెట్లు తీసుకుంది.

## ప్రపంచంలో రాట్ కోహ్లి బెస్ట్ ప్లేయర్

(అక్షరం న్యూస్)ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ 2024లో స్టార్ స్పోర్ట్స్ కామెంటేటర్ గా వ్యవహరిస్తున్న అతను.. వరల్డ్‌క్రికెట్‌లో ఎవరు బెస్ట్ క్రికెటర్ అన్నది చెప్పాడు. గురువారం జరిగిన రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ప్రీ మ్యాచ్ షోలో పాల్గొన్న స్టీవ్ స్మిత్ కు ఓ ప్రశ్న ఎదురైంది. వరల్డ్‌క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్ ఎవరన్న ప్రశ్నకు స్మిత్.. వెంటనే ఏమీ ఆలోచించకుండానే భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి అని చెప్పేశాడు. కోహ్లి ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్ అని అన్నాడు. కాగా.. ఇందుకు సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. విరాట్ కోహ్లి వరల్డ్ క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. బరిలోకి దిగాడంటే.. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించడమే. తాను క్రీజులో ఉన్నంత సేపు బౌలర్లకు భయమే. ఇదిలా ఉంటే.. విరాట్ కోహ్లి ఎన్నో అరుదైన ఘనతలను సాధించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన సచిన్ టెండూల్కర్ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. కోహ్లి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగుల స్కోరర్‌గా నాలుగో స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం ఐపీఎల్-2024 సీజన్‌లోనూ దుమ్ములేపుతున్నాడు. ఈసారి కప్ కొట్టాలని కసితో కోహ్లి ఆడుతున్నట్లుగా ఉంది.. అతని ఆట తీరు చూస్తుంటే.

# భారీ హిట్టు కొట్టిన పృథ్విరాజ్ సుకుమారన్ మూవీ



(అక్షరం న్యూస్)మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం మలైకోట్టై వాలిబన్ . లిజో జోష్ పెల్లిస్సెరీ డైరెక్ట్ చేసినీ ఈ మూవీ రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25న గ్రాండ్‌గా విడుదలైంది. ఇప్పటివరకు అత్యధిక ప్రీ సేల్స్ బిజినెస్ చేసిన సినిమాగా మలైకోట్టై వాలిబన్ రికార్డు నమోదు చేసింది. తాజాగా ఈ రికార్డును మరో మలయాళ స్టార్ హీరో బీట్ చేశాడు. తాజాగా ఎవరూ నమోదు చేయలేని అరుదైన ఫీట్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఇంతకీ ఆ హీరో ఎవరో కాదు.. పృథ్విరాజ్ సుకుమారన్. ఈ స్టార్ హీరో నటించిన నేడు ప్రేక్షకుల ముందుకొచ్చింది. కేరళలో అత్యధిక ప్రీ సేల్స్ నమోదు చేసింది. మోహన్ లాల్ తర్వాత కేరళలో టాప్ ప్రీ సేల్స్ బిజినెస్ చేసి మరోసారి వార్తల్లో నిలిచాడు పృథ్విరాజ్ సుకుమారన్. వాస్తవ సంఘటనల ఆధారంగా బెన్యమిన్ రాసిన నవల స్ఫూర్తితో తెరకెక్కింది. ఈ మూవీ ట్రైలర్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. పృథ్విరాజ్ సుకుమారన్ తన పాత్రకు ప్రాణం పోశాడని ఇప్పటివరకు వచ్చిన రివ్యూస్ చెబుతున్నాయి. బ్లేస్సీ రైటర్ కమ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో జిమ్మీ జీన్-లూయిస్, అమలాపాల్, రిక్ అబీ, ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. విజువల్ రొమాన్స్ ఇమేజ్ మేకర్స్, జెట్ మీడియా ప్రొడక్షన్, అట్ల గ్లోబల్ మీడియా సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాయి. మోహన్ లాల్ ప్రస్తుతం వృషభ, సినిమాల్లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమాల నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అద్దె భవనాల్లోనే గురుకులాలు



- గురుకుల పాఠశాలల నూతన భవనాలు నిర్మాణం ఎప్పుడు?
- అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులలకు నూతన భవనాలు నిర్మించాలి.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్.

కరీంనగర్/సైదాపూర్,మార్చి30(అక్షరం న్యూస్): సైదాపూర్ మండల మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల హుజురాబాద్ మండల కేంద్రంలో అద్దె భవనంలో నడుస్తున్న దాన్ని వెంటనే మంత్రి స్పందించి గురుకుల పాఠశాలను సైదాపుర్ లోనే నూతన భవనం నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ కోరారు. వెంకటేష్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లోనే కోనసాగుతన్నాయని నూతన భవనాలు నిర్మించాలని,ఎన్ని మార్లు కోరినా పట్టించుకోలేదని గత కొన్ని సంవత్సరాలుగా సైదాపూర్ గురుకుల పాఠశాల హుజురాబాద్ మండలం లో రైస్ మీల్లుల దగ్గర అద్దె భవనాల్లో నడుపుతున్నారని మీల్లుల ద్వారా వచ్చే పొగ వల్ల విద్యార్థులకు చర్మ సమస్యలు శ్వాశకోశ సమస్యలు వస్తాయని ఇలా జరగడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని,వెంటనే మంత్రి స్పందించి సైదాపుర్ లోనే గురుకుల పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని రామారపు వెంకటేష్ కోరారు.

## హార్టికల్చర్ కాంట్రాక్ట్ కార్మికుల కు పదవీ విరమణ సత్కారం



జ్యోతి నగర్ మార్చ్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి ప్లాంట్ లోని హార్టికల్చర్ విభాగంలో గత 35 సంవత్సరాల నుండి ఐ ఇ కార్మికులుగా పని చేసుకుంటూ జీవనం కొనసాగించిన కే అంజమ్మ ఏ రంగమ్మ అనే కార్మికులు శనివారం పదవి విరమణ పొందిన సందర్భంగా వారిని ఐ ఎఫ్ టి యు నాయకులు సత్కరించారు. వారి యొక్క డిపెండెంట్ లను సిహెచ్ మహేష్ వంశీకృష్ణ లను పనిలో పెట్టించడం జరిగినది. పదవి విరమణ పొందిన కే అంజమ్మ ఏ రంగమ్మ లను వారితో పాటు పనిచేసిన తోటి కార్మికులు పూలమాలలు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ హాజరై మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఆర్టికల్చర్ విభాగంలో పనిచేసుకుంటూ ఎన్ టి పి సి ఆర్టికల్ లో పూల చెట్లు పార్కులను ఎంతో అందంగా తీర్చిదిద్దినారు. దీనికి ఎన్ టి పి సి కి ఒక మంచి ఆర్టికల్చర్ నర్సరీ అనిపేరు రావడం జరిగినది. వీరు పనిలో చేరిన నాటి నుండి నేటి వరకు ఇదే ఆర్టికల్చర్ లొకేషన్ లోనే పనిచేసుకుంటూ మంచి క్రమశిక్షణ కలిగిన కార్మికులుగా పేరు తెచ్చు కున్నారు. అలాగే వీరు పనిలో చేరిన 35 సంవత్సరాల నుండి ఈరోజు వరకు ఐఎఫ్టియు యూనియన్ లోనే కొనసాగుతూ వారి యొక్క మంచి చెడులు గాని సమస్యలు గాని ఈ ఐ ఎఫ్ టి యు యూనియన్ ద్వారానే పరిష్కారం చేసుకున్నారు.ఇప్పటివరకు ఐ ఎఫ్ టి యు జెండా క్రిందనే కొనసాగుతున్నారు. ఇలాంటి కార్మికులకు ఐఎఫ్టియు ఎప్పటికీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కార్మికులకు తెలియజేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో జె మల్లయ్య ఏ ఐలయ్య పర్వతాలు ఏ భూమయ్య గట్టయ్య ఏ స్వామి పరుశురాములు టి లక్ష్మి ఎస్ డి కాజా బేబీ బి లక్ష్మి శోభక్క లక్ష్మి ఏ లక్ష్మి జి లక్ష్మి బి లక్ష్మి సత్యమ్మ మొండమ్మ స్వరూప తోపాటు పలువురు పాల్గొన్నారు

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు

**గ్రామీణ నీటి సరఫరాల శాఖ ఏఈ రాజమల్లారెడ్డి**



హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 30 (అక్షరం న్యూస్):

వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దటి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల గ్రామీణ నీటి సరఫరాల శాఖ ఏ ఈ రాజమల్లారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలోని ఆయా గ్రామపంచాయతీల పరిధిలో పంచాయతీ కి చెందిన బోర్లు, బావుల నీరు సరిపోతుందని అన్నారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకుని పలు గ్రామాల్లో బోరుబావులు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. నీటి ఎద్దడి తలెత్తకుండా భీమదేవరపల్లి మండలంలో రూ.35 లక్షల 50 వేల వ్యయంతో బోర్లు వేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ముల్కనూర్ నరహరి తండా, రాం నగర్ తండా, బొల్లోనిపల్లి, మంక్యా నాయక్ తండా, పుల్ నాయక్ తండాల్లో బోర్లు వేసామని, రత్నగిరి, వావిలాల తండా, ఒంటిమామిడి తండా, చంటయ్యపల్లి గ్రామాల్లో బోర్లు వేయనున్నట్లు తెలిపారు. వీర్లగడ్డ తండాలో లోజర్ పంపును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో ప్రస్తుతం త్రాగునీటి సమస్య లేదని, ఒకవేళ ఎండలు ముదిరితే త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రోత్సాహకం



**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -30 అక్షరం న్యూస్

క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన బాలికలను ప్రోత్సహించేందుకు వారికి నగదు బహుమతులు అందించామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో నగదు ప్రోత్సాహక బహుమతినీ అందజేశారు. లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా క్రీడలలో ఆసక్తి చూపుతూ మంచి ప్రతిభ కనబరుస్తున్న జిల్లా విద్యార్థినులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బహుమతి క్రింద నగదు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 14 మండలాల వారీగా జిల్లా విద్యాశాఖ అధికారి నేతృత్వం లో నిర్వహించిన క్రీడా పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన 14 మంది బాలికలను ఎంపిక చేసి ఒక్కొక్కరికి 3 వేల 300 రూపాయలు ప్రోత్సాహకం చొప్పున చెక్కులు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ.సురేష్, పి.ఈ.టీ ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..





**బిజెపి మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు**

ఖమ్మం/తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని గూడూరు గ్రామంలో ఎక్కిరాల వెంకటేశ్వర్లు అనే రైతు తన పొలంలో వరి సాగు చేశారు. ఈ వరి విత్తనాలను ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని సాయిరాం స్వీట్స్ హెచ్ఎంటి వరి విత్తనాలను వినాయక కంపెనీ వారివి తీసుకొని వచ్చి గత జనవరిలో ఎదజల్లే పద్ధతిపై సాగు చేశారు. ఈ రైతు వ్యవసాయ అధికారుల సూచనల ప్రకారం తన పొలాన్ని సాగు చేస్తున్నాడు. ఇప్పటివరకు వేపుగానే పెరిగినటు వంటి వరి ప్రస్తుతం ఈనక దశ వచ్చిన తరువాత మూడు నాలుగు రకాలుగా ఈనుతుంది. 90శాంతం బెరుకులతో అనిచ్చిత పరిస్థితిలో ఆ వరి ఉన్నది ఒక మొక్క ఈయన అర్రు వంచేదశలోఒక మొక్క పొట్ట దశలో ఉన్నది. ఇంకో మొక్క ఈయనకి దశలో ఈ విధమైనటువంటి ఎగుడుదిగుడు పద్ధతిలో వరి ఈనుతూ ఉన్నది. ఈ విధంగా ఉండటం వలన వరి అనుకున్నంత దిగుబడి రాదు. కనీసం ఎకరానికి పది బస్తాలైన దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. ఈ రైతు పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టడం జరిగినది పెట్టుబడి ఎకరానికి సుమారుగా 25 వేల రూపాయలు పెట్టుబడి పెట్టడు. ఈ ఈ రైతుకు బ్రతుకుదురువే ఆ పొలం వరిసాగు. రైతు తీవ్రమైనటువంటి ఆందోళనకు గురవుతున్నాడు. రైతుకు ఈ విధంగా ఉంటే కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితిలో లేదు. ఈ విధమైనటువంటి వరి విత్తనాలు ఇచ్చినటువంటి దుకాణ యజమానుదారుడు ఆ విత్తనాలు సరఫరా చేసినటువంటి సీడ్ కంపెనీ వారు బాధ్యత వహించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని శనివారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు వ్యవసాయ క్షేత్రాన్ని ఆ గ్రామంలోని తోటి రైతులతో కలిసి పరిశీలించారు. ఈ పంట వల్ల రైతు తీవ్రంగా నష్టపోవడం జరిగినది కనుక రైతుకు న్యాయం చేయాలని భాజపా డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో భాజాపా మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, ఎల్లంకి సుధాకర్, రైతులు ఎక్కిరాల వెంకటేశ్వర్లు, తొండపు తులసయ్య, దైతాభాస్కరరావు, కొమ్మినేని చంద్రావు, పువ్వాళ్ళ నరసింహారావు, కొమ్మినేని వెంకటయ్య, పువ్వాళ్ళ సూరయ్య, బండారు వెంకటేశ్వర్లు, ఎక్కిరాల రాజు, కేదాసు సుక్కన రావు నంద్యాల రామారావు, పాల్గొన్నారు.





## పాలేరు ఖమ్మం నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /మర్చి30/ అక్షరం న్యూస్:/

పాలేరు ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా 59వ డివిజన్ దానవాయిగూడెంలో జరిగిన రామాలయ శంకుస్థాపనలో ఒకటవ డివిజన్ అంకమ్మతల్లి దేవాలయ పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఖమ్మం నగరంలోని ఉషాహరి కన్వెన్షన్ లో జరిగిన ఓణీల అలంకరణ ధంసలాపురం ఎస్ఆర్ కన్వెన్షన్, ఎం.ఎస్ కన్వెన్షన్ రఘునాథపాలెం మండలం పుటాణితండాలో కూసుమంచి మండలం పాలేరులో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.

## పదవి విరమణ పొందుతున్న పోలీస్ అధికారులకు సీపీ కార్యాలయంలో అత్మీయ వీడ్కోలు



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 30/అక్షరం న్యూస్:

1989 సంవత్సరంలో పోలీసు శాఖలో చేరి గత 35 సంవత్సరాలు పోలీసుశాఖలో అమూల్యమైన సేవలు అందించిన ఏఎస్ఐ వెంకటేశ్వర్ రావు పీసీఆర్ రామగుండం,1983 సంవత్సరంలోపోలీసు శాఖలో చేరి 41సంవత్సరాలు పని చేసిన హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.సత్తయ్య,రామగుండం పిఎస్,1984 సంవత్సరంలో పోలీసు శాఖలో చేరి 40 సంవత్సరాలు పని చేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పి.అంజయ్య, రామగుండం,1984 సంవత్సరంలో పోలీసు శాఖలో చేరి 34 సంవత్సరాలు పని చేసిన హెడ్ కానిస్టేబుల్ ఎం.డి అజిజ్ బేగ్,బసంత్ నగర్ పిఎస్,ల పదవీ విరమణ సందర్భంగా సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.


ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగి కి తప్పదని,ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తిగుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని,పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేస్తు పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి చేసిన సేవను మరువమని, పదవీ విరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన సంప్రదించవచ్చని."పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే,కాని తన వ్యక్తిత్వానికి కాదు"అని అన్నారు.విధి నిర్వహణలో పగలనక, రాత్రనక,పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీలు చేసినారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషా లతో గడపాలని ఆకాంక్షినారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు , ఏఓ సతీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలిస్ సంఘము అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం,స్వామి,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోకుండా ఎన్ టి పి సి వారసంత లో వ్యాపారాలు చేసుకోవచ్చు



**ఆర్ఎంసి కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 30/అక్షరం న్యూస్:మేడిపల్లి సెంటర్ గ్రీన్ బెల్ట్ లో ఆక్రమణలు తొలగిస్తున్న నేపథ్యంలో చిరువ్యాపారులు తమ ఉపాధి కోల్పోకుండా ప్రత్యామ్నాయంగా సమీపంలోని ఎన్ టి పి సి వార సంత స్థలంలో తమ వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి. హెచ్. శ్రీకాంత్ తెలిపారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన టౌన్ వె%శీ%డింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైవే రోడ్డు ఆనుకొని షెడ్లు వేసి వ్యాపారాలు నిర్వహించడం మూలానా ప్రమాదం పొంచి ఉండి తీరని ప్రాణ నష్టం జరిగే అవకాశాలు కూడా ఉంటాయని అన్నారు.దుకాణాలలో తగినంత స్థలం ఉన్నప్పటికీ రోడ్డు,ఫుట్ పాత్ ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించడం మానుకోవాలని అన్నారు.చిరు వ్యాపారుల సౌకర్యార్థం ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ లోని పార్కింగ్ స్థలాన్ని కూడా ఉపయోగం లోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గోదావరిఖని ఎ సి పి మడత రమేష్ మాట్లాడుతూ నగదు రహిత లావాదేవీలను నిర్వహించడానికి శిక్షణ ఇచ్చిన మాదిరిగా సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా చిరువ్యాపారులకు అవగాహన కల్పి%శీ%చాలని కోరారు.రోడ్లు విశాలంగా ఉంటేనే ప్రక్కన ఉన్న చిరువ్యాపారుల వద్ద వినియోగదారులు కొంత సేపు ఆగి కొనుగోళ్లు చేయగలుగుతారని తద్వారా వారి వ్యాపారాలు కూడా మెరుగుపడతాయని అన్నారు.గోదావరి ఖని ట్రాఫిక్ సి ఐ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు ఉపయోగంలోకి తీసుకు వచ్చి రాజీవ్ రహదారి ప్రమాద రహితంగా తీర్చిదిద్ద డానికి అలాగే ట్రాఫిక్ స్తంభించి పోయి ప్రజలు ఇబ్బందులు పడకుండా రహదారులను రద్దీ రహిత%శీ% గా మార్చేందుకు అందరు సహకరించాలని కోరారు. మెప్మా డి ఎం సి రజనీ మాట్లాడుతూ వీధి వ్యాపారుల సంక్షేమం కోసం మెప్మా చేపడుతున్న వివిధ కార్యక్రమా లను వివరించారు.మైక్రో ఫైనాన్స్ సంస్థలు, వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా బ్యాంకులసహకారంతో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో సుమారు 14 వేల మంది చిరువ్యాపారులకు చిన్న మొత్తాలను ఋణాలుగా ఇప్పించినట్లు తెలిపారు.అలాగే వె%శీ%డింగ్ జోన్స్ గుర్తించడం,నైట్ షెల్టర్ల నిర్వహణా భాద్యతలు ఏజన్సీలకు అప్పగించడం తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు,ఐ సి డి ఎస్ సి డి పి ఓ స్వరూప,నగర పాలక సంస్థ ఎ సి పి శ్రీనివాస రావు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ ఎం ఓ అప్పారావు, సూపరింటెండెంట్ మనోహర్,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం,బ్యాంకు అధికారులు,మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్లు,పలువురు చిరువ్యాపారులు పాల్గొన్నారు.



## ఏపీ మాజీ మంత్రులను కలిసిన తెదేపా నేత రావూరి రవి ప్రసాద్...



ఖమ్మం/ తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రులు, తెలుగుదేశం పార్టీ నాయకులను ఖమ్మంజిల్లా తల్లాడ మండలానికి చెందిన తెదేపా తల్లాడ మండల కన్వీనర్ రావూరి రవి ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం వారిని కలిశారు. ఈ సందర్భంగా రవిప్రసాద్ మాట్లాడుతూ దేవినేని ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, బుద్దా వెంకన్నలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. తెదేపా అధినేత చంద్రబాబునాయుడును కలిసేందుకు వచ్చామని, ఆయన బిజీగా ఉండటం వల్ల మాజీ మంత్రులను కలిసినట్లు వెల్లడించారు. తెలంగాణలోని ఖమ్మం పార్లమెంట్ టికెట్ ను తెదేపా అభ్యర్థికి ఇవ్వాలని వినతి పత్రం అందించినట్లు పేర్కొన్నారు. ఏపీలో కూటమి ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని, రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా తెదేపాకు పూర్వవైభవం వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు నారపోగు ప్రసాదు, సిద్దు, రావూరి సీతారామయ్య, తదితరులు ఉన్నారు.

## సత్తుపల్లిలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం..




ఖమ్మం/తల్లాడ సత్తుపల్లి మార్చి 30 (అక్షరంన్యూస్)

యేసుక్రీస్తు మరణ, పునరుద్దాన (గుడ్ ఫ్రైడే, ఈస్టర్) పండుగలను పురస్కరించుకొని పాస్టర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సత్తుపల్లి ఆధ్వర్యంలో శనివారం సత్తుపల్లి పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నిరీక్షణ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పాస్టర్స్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు వి. జయరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళి మనుగడ కోసం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని గుర్తు చేశారు. ప్రజలు చేసిన పాపాలకు త్యాగానికి గుర్తుగా ఆయన మరణించి, మూడో రోజు తిరిగి లేచారని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో ప్రేమ, శాంతి, కరుణ, దయ కలిగి ఉండాలని, తోటి వారి పట్ల కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రూబెల్ పాల్, అరుణ్, జయరాజు, ప్రసాదు, యోహాను, కాంతారావు, లాలయ్య, ప్రేమ రాజు, క్రిస్టఫర్, లాజరు, యోహాను, లాయర్ సుదర్శన్ రావు, కమిటీ సభ్యులు, సంఘాల విశ్వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వాల్ రైటింగ్ ను పరిశీలించిన కమిషనర్ వేణు..



ఖమ్మం/ వైరా మార్చి 30 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో గోడలు జరుగుతున్న వాల్ రైటింగ్ కార్యక్రమంను శనివారం వైరా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు పరిశీలించారు. త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో నేపథ్యంలో ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుపుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా గోడలపై వాల్ రేటింగ్ చేపట్టడం జరిగిందని కమిషనర్ వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాజాన్ని ఆలోచింప చేస్తున్న పాస్టర్ శాంతిరాజ్



పెద్దపల్లి టౌన్ మార్చ్ 30 అక్షరం న్యూస్

గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని క్రైస్తవ సమాజం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని చేస్తున్న నేపథ్యంలో భిన్నంగా ఓ పాస్టర్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి క్రైస్తవ సమాజాన్ని ఆలోచింప చేస్తున్నాడు ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన యేసు ప్రభువు మరణాన్ని పునరుత్తానాన్ని స్మరిస్తూ హన్మంతునిపేటకు చెందిన యజ్ఞ ఎంలైట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు పాస్టర్ పల్లె శాంతిరాజ్ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో శనివారం రోజున రక్తదానం చేశారు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేదవాళ్లకు సహాయం చేయడంలో ప్రభువు చెప్పిన నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే మాటను నెరవేర్చినట్లుగా ఉంటుందని పాస్టర్ పల్లె శాంతి రాజు అన్నారు క్రైస్తవ యువత అవసరతలో ఉన్న పేద ప్రజలకు సహాయ కార్యక్రమాలు చేయాలని పాస్టర్ పిలుపునిచ్చాడని అన్నారు ఈ సందర్భంగా శాంతిరాజ్ ఇచ్చిన రక్తం అనారోగ్యంగా ఉన్న పేదవానికి ఉపయోగపడుతుందని గుర్తించిన బ్లడ్ బ్యాంక్ వారు ప్రశంసా పత్రాన్ని అందజేసి ఆయనను అభినందించారు

## వడ్డీ పై 90% రాయితీ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి టౌన్ మార్చి 30అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు నల్లా బిల్లులు మరియు ట్రేడ్ లైసెన్సులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు శనివారం రోజున బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వారు వారి యొక్క బకాయి 6,70138 ఆరు లక్షల డెభై వెయిల ఒక వంద ముప్పై ఎనిమిది రూపాయలు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కి చెక్కు రూపంలో అందించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా నేటితో మాత్రమే మిగిలి ఉన్నందున ఇంటి పన్ను బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ పై 90% రాయితీ ఇచ్చినందున పట్టణ ప్రజలు 31వ తేది రాత్రి వరకు మా మున్సిపల్ సిబ్బంది ఆఫీసు నందు అందుబాటులో ఉంటారని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ శివప్రసాద్ బిల్ కలెక్టర్ అజయ్ పాల్గొన్నారు

# ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుంది....!





### మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్.

### కరాటేలో రాణించిన విద్యార్థులకు బెల్టుల ప్రధానం.

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మార్చి - 30 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహా నందీశ్వర్ మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలలో సుమారు 120 మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ స్థాయి బెల్టులను సాధించినట్లు ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ సంస్థల ఛీఫ్ ఎగ్జామినర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ మాట్లాడుతూ ఆడపిల్లలకు ఆత్మరక్షణ, ఆత్మసైర్యం, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం ఎంతైనా అవసరమని సూచించారు. ఈ యుద్ధ విద్యయొక్క ప్రాముఖ్యతను వివరించారు. చీఫ్ ఎగ్జామినర్ అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ కరాటే శిక్షణ వలన విద్యార్థుల్లో ఏకాగ్రత పట్టుదల ఆత్మస్థైర్యం, మానసిక ప్రశాంతత కలుగుతుంది అన్నారు. అనంతరం బింగి మహేష్ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు కరాటే బెల్టులను, సర్టిఫికేట్లను అందజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు ఆహుతులను ఆకట్టుకున్నట్లు ఛీఫ్ ఎగ్జామినర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. నూతనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన బింగి మహేష్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రజినీకాంత్ కు కరాటే స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంకె పల్లి ఎంపిటిసి బుర్ర లహరి- శేఖర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు పీర్ మహమ్మద్, సీనియర్ కరాటే మాస్టర్లు ఆర్ విజయ్, రజినీకాంత్, దండుగల తిరుపతి, లోలోపు రాజు, దండుగల దేవరాజు, మల్లపాటి తిరుపతి, క నీ కరపు రాజశేఖర్, విద్యార్థులతో పాటు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన అవకాశవాది కడియం

### పదవులు కోసమే కాంగ్రెస్ కు కడియం

### కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి



జనగామ జిల్లా/రఘునాదపల్లి,/( అక్షరం న్యూస్ )మార్చి 30: క రుడుగట్టిన అవకాశవాది కడియం ఏ రాజకీయ పార్టీలో ఉన్న పదవులు ఆశించే కడియం శ్రీహరి కాంగ్రెస్ కు వస్తున్నాడని అలాంటి నాయకుడు కాంగ్రెస్ కు అవసరం లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని వ్యతిరేకిస్తు కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..పదవుల కోసం టిడిపి నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి ఇప్పుడు అదికార దాహంతో పాటు తన కూతురు. కావ్యను ఎంపిగా చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రయత్నిస్తున్నాడని మాటుగా విమర్శించారు. 30 సంవత్సరాల నుండి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు, అణచివేత దోరణి అవలంబించిన కడియం శ్రీహరి అధికారం కోసమే కాంగ్రెస్లోకి చేరుతున్నాడన్న విషయాన్ని కాంగ్రెస్ అది నాయకత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని, కడియం మాదిగల అస్తిత్వంతో పాటు ఆత్మ గౌరవాన్ని కాలరాసిన దళిత ద్రోహి అని ఆరోపించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పల చూసుకుంటున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరకు ద్రోహం చేసి తన కూతురిని ఎంపిగా గెలిపించుకోవడానికే, కడియం కావ్యకు వరంగల్ ఎంపిగా బీఆర్ఎస్ టికెట్ ఇచ్చినప్పటికి కాదని కాంగ్రెస్ టికెట్ ఆశించే పార్టీలో చేరడానికి తండ్రి కూతురు కలిసికట్టుగా నాటకం ఆడుతున్నారని పలువురు నాయకులు వాపోయారు. కడయం శ్రీహరి కాంగ్రెస్లో చేరే ముందు అటు బిఆర్ఎస్ కు ఇటు బిఆర్ఎస్ టికెట్ గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. మాదిగల ఆత్మగౌరవం కాపాడడానికి వరంగల్ ఎంపిగా సింగపురం ఇందిరకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని అన్నారు. ఈ నెల 31న (ఆదివారం) స్టేషన్ఘనూర్ నియోజకవర్గ కేంద్రంలో సుమారు 30 వేల మంది కార్యకర్తలతో సింగపురం ఇందిరకు మద్దతుగా పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో సమావేశంలో నాయకులు మేకల నరేందర్, గాదె రమేష్, కోళ్ల రవి, మంద రమేష్, మధుసూదన్ రెడ్డి, కొంరెల్లి, కావటి భాస్కర్, రాజ్ కుమార్, లక్ష్మా రెడ్డి, షబ్బీర్ మియా, నీలం యువరాజ్,పోరెడ్డి లక్ష్మి ప్రభాకర్,బిర్రు మధు, రంగు రాజు, కంసాని మధుసూదన్ రెడ్డి,రచ్చ సోమనాథం,పృథ్వీ మల్లేష్,అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటుకు కట్టుదిట్టమైన చర్యలు
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి -30 అక్షరం న్యూస్

పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూలి, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ ల ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకోవాలో అనే అంశం ఎస్ఎంఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించు కోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు.

పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని అన్నారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంపై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. 85 సంవత్సరాల పైబడిన సీనియర్ సిటిజెన్లకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ ప్రవేశపెట్టిందని, ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటికి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారుమే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ , మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్ కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ,లి ఎన్నికల విధి నిర్వహణ కారణంగా పోలింగ్ రోజు ఓటు వేసే అవకాశం లేని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్స్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ నిర్వర్తించేందుకు జిల్లాలో వినియోగించే ప్రతి సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏళ్ళ వయస్సు గల వారు, దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వద్దకు పోలింగ్ అధికారులు వచ్చి ఓటు వేసే అవకాశం కల్పిస్తారని ఏ తేదీ ఏ సమయంలో వచ్చేది ముందుగానే సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు.పోస్టల్ బ్యాలెట్లు, ఇంటి వద్ద ఓటింగ్ పొందడానికి ఫారం 12 డీ లను రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, బి.గంగయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# సి ఏం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన లింగాయత్ వర్గస్థులు



మద్నూర్ /మార్చ్ 30(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లింగాయత్ వర్గాల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కొరకు లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తో లింగాయత్ వర్గస్థులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని మెనూర్ గ్రామంలో లింగాయత్ వర్గస్థులు, గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావు, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. మెనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, సామజిక సేవకుడు జాంషెడ్ వార్ అశోక్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కొరకు ఆలోచించే ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. లింగాయత్ వర్గస్థుల కొరకు ఇప్పటి వరకు ఏ పార్టీ కూడా లింగాయత్ వర్గస్థుల కొరకు ఆలోచించ లేదని తెలిపారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ సహకారం తో లింగాయత్ వర్గస్థుల కొరకు కోర్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ వర్గస్థులకు లబ్ధిచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయం లో మొట్టమొదటి సారిగా సురేష్ శెట్కాట్ కృషి మూలంగా లింగాయత్ (ఓ. సి.) నుండి బిసి కులంలో మార్చడం జరిగిన విషయాన్నీ తెలిపారు. లింగాయత్ లకు బిసి కులం ధ్రువీకరణ పత్రం తో ఈ రోజు రాష్ట్రంలో లింగాయత్ వర్గస్థులు ఉన్నత చదువులలో సిటు సాధించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఉద్యోగాలలో కూడా బిసి ధ్రువీకరణ పత్రం తో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విషయాన్నీ తెలియజేశారు. లింగాయత్ లు ఓసి లుగా ఉన్నపుడు వారికి ఉన్నత చదువులు, ఉద్యోగాలు లేక ప్రవేటు రంగాలలో, వ్యవసాయా పనులలో జీవనం కొనసాగించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే లింగాయత్ వర్గస్థులకు అటు రిజర్వేషన్లు, ఇటు కార్పొరేషన్ సంఘం ద్వారా పెద్ద పీఠ వేయడం జరుగుతుందని తెలిపారు. లింగాయత్ వర్గస్థులు ఆత్మ సాక్షిగా మీ పిల్లల భవిష్యత్తు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి అండదండాలుగా ఉండాలని కోరారు. రాబోయే జహిరాబాద్ ఎంపీ సిటు సురేష్ శెట్కాట్ తో పాటు అన్ని ఎంపి స్థానాలలో లింగాయత్ వర్గస్థులు తమ అమూల్యమైనా ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలుపులో భాగస్వామ్యం కావాలని జాంషెడ్ వార్ అశోక్ పటేల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాంషెడ్ వార్ అశోక్ పటేల్, గంగారాం మారేపల్లి, వినోద్, రైస్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, భీమ్ రావు, మేరాజ్, శివరాజ్ పటేల్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.





## పోలీస్ కమిషనర్ తో బేటి అయిన సిఐఎస్ ఎఫ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ నందన్..

ఖమ్మం/ తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు, శాంతిభద్రతలపై సెంట్రల్ ఫోర్స్ ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ముందుగా పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్న సిఐఎస్ ఎఫ్ సౌత్ జోన్ -%శ్రీశ్రీ% డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ యం. నందన్ ని ఆహ్వానం పలుకుతూ... పుష్పగుచ్చాన్ని పోలీస్ కమిషనర్ అందజేశారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహం పై సెంట్రల్ ఫోర్స్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా బేటి అయినట్లు పెర్కొన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని సరిహద్దు ప్రాంతాల్లో ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మద్యం, నగదు, మాధకద్రవ్యాల అక్రమ రవాణా నియంత్రణ చర్యలు, సరిహద్దు మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో పకడ్బందీగా తనిఖీలు, ఇరు రాష్ట్రల సరిహద్దు పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తూ ప్రశాంత వాతావరణ కల్పిస్తూ.. ఎన్నికల బందోబస్తు విజయవంతం చేస్తామని అన్నారు.

ఇప్పటికే మూడు కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు చేరకున్నాయని, రానున్న రోజుల్లో బలగాల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కేసులు నమోదైన వారు ప్రస్తుతం ఎక్కడున్నారు, వారి కదలికలపై దృష్టి సారించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. తీరు మారకుండా వ్యవహరించే వారిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

సమావేశంలో అసిస్టెంట్ కమాండెంట్ మనోజ్ కుమార్ మౌర్య, డిప్యూటీ కమాండెంట్ మాల్కిత్ సింగ్ పాల్గొన్నారు.

# పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన..





ఖమ్మం/ తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా 59వ డివిజన్ దానవాయిగూడెంలో జరిగిన రామాలయ శంకుస్థాపనలో, ఒకటవ డివిజన్ అంకమ్మతల్లి దేవాలయ పున: ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఖమ్మం నగరంలోని ఉషాహరి కన్వెన్షన్ లో జరిగిన ఓణీల అలంకరణ, ధంసలాపురం, ఎస్ఆర్ కన్వెన్షన్, ఎం.ఎస్ కన్వెన్షన్, రఘునాథపాలెం మండలం పుఠాణితండాలో, కూసుమంచి మండలం పాలేరులో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.

# మాజీ ఎంపీటీసీ సతా కోటి వీరనాగులు భౌతికకాయాన్ని సందర్శించి,నివాళి...

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



ఖమ్మం/ తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సతాకోటి వీరనాగులు యాదవ్ గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గుండె సంబంధిత వ్యాధితో మరణించారు. వారి భౌతిక కాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కుటుంబ సభ్యులతోపాటు సందర్శించి పూల మాల వేసి నివాళు లర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు. వీర నాగులు యాదవ్ మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటు అని, నేను చేసే కార్యక్రమాలలో అనేకసార్లు నాకు సలహా ఇచ్చి తోడ్పాటు అందించిన వ్యక్తిగానే కాకుండా ముచ్చర్ల గ్రామ ప్రజలందరికి రాజకీయ పక్షపాతం లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేశారని అందరికీ తీరని శోకసముద్రం మిగిల్చారని గద్గద స్వరంతో ఆవేదన వ్యక్తం చేశారు . వారి ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేశారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండలం నుండి మరియు జిల్లా వ్యాప్తంగాసిపిఐ, టిడిపి, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల ప్రముఖులు మరియు అన్ని కుల సంఘాల ప్రజాసంఘాల అభిమానులు మరియు భారీ ఎత్తున బంధువులు స్నేహితులు గ్రామ ప్రజలు అంత్యక్రియలో పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ ఇంటి పనులు కార్యక్రమం..

### పాల్గొన్న మున్సిపల్ కమిషనర్



ఖమ్మం/ వైరా మార్చి 30 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీలో ఇంటి పనులు కార్యక్రమంలో పాల్గొన్న వైరా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు అధికారులతో కలిసి శనివారం మున్సిపాలిటీలో పలు వార్డులలో పర్యటించి ఇంటి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు నరసింహారావు, భాషా బిల్ కలెక్టర్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## నూతన వరుడి వధువు న్ని ఆశీర్వదించిన నేతకానీ నాయకులు



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 30 (అక్షరం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలం బత్తులపల్లి గ్రామంలో నేతకానీ కాలనీ లో జాడి వెంకటేశ్వర్లు సాంబలక్ష్మి గార్ల ఏకైక కుమారుడు వేణు గోపాల్ పెళ్లి కొడుకుని చేయడం జరిగింది ఈవెడుకకు హాజరై నూతన వరుడి వధువు లను ఆశీర్వదించిన నేతకానీ కుల సంఘం నాయకులు దుర్గం మురళి నేత (జర్నలిస్టు) జనగాం సాంబయ్య (పిల్డ్అస్టేట్ శెట్టుపల్లి ) బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెం ట్ చెన్నూరి వెంకటేశ్వర్లు దుర్గం గణేష్ యూత్ నాయకులు పాల్గొన్నారు

## ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్



ఖమ్మం/తల్లాడ మధిర మార్చి 30 (అక్షరంన్యూస్)

శాంతి భద్రతలకు విగాథం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి బోనకల్ పోలీసులు కవాతు నిర్వహించారు. వైరా ఏసీపీ రెహమాన్, మధిర సీఐ డి. మధు, ఎస్సై కె. మధుబాబు ల ఆధ్వర్యంలో బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోనకల్, గోవిందాపురం (ఎల్) గ్రామాలలో సాయుధ బలగాలతో కలిసి పోలీస్ అధికారులు గ్రామంలో తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామన్నారు.

## మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు వరిగుంతం కృష్ణకు సన్మానం...



మెదక్, బ్యూరో, హత్నూర, మార్చ్,30( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో నాకు డాక్టరేట్ రావడం వలన మెదక్ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు తెలుసుకొని ఘనంగా సన్మానించినందుకు కృతజ్ఞతలు అని ఒక ప్రకటనలో వరిగుంతం కృష్ణ తెలిపారు. హత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు వరిగుంతం రాజు గోవు శ్రీధర్ నీలం మధు సైన్యం శివ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ తోనే మా ప్రయాణం



జనగామ జిల్లా /రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) మార్చి 30: పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడ తూ కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తు వరంగల్ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ జెండా ఎగుర వేయడానికి నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. ఈ నెల 31న జనగామ జిల్లా కేంద్రం సమీపంలో కేసీఆర్ పాల్గొనే సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. అనంతరం నాయకులు బీఆర్ఎస్, కేసీఆర్ కు అనుకూలం గా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు నామాల బుచ్చయ్య, ముసిపట్ల విజయ్, పోకల శివకుమార్, గూడ కిరణ్ కుమార్, సత్తయ్య, రాములు, బొంగు అయిలయ్య, శాగ నాగరాజు, అశోక్, సింగపురం రవి. దొనికెల రమాదేవి, మహమ్మద్ గౌస్, శివరాత్రి రాజు, జోగు శ్రీకాంత్ త దితరులు పాల్గొన్నారు.

# ఛాన్స్ ఇస్తే కరీంనగర్ ఎంపీగా పోటీ చేస్తా

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కటుకం మృత్యుంజయం**



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట /మార్చ్30(అక్షరం న్యూస్)

గంభీరావు పేట తనకు అవకాశం కల్పించాలని హైదరాబాదులో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తన నివాసంలో కలిసి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు మృత్యుంజయం విజ్ఞప్తి చేశారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువా కప్పి సన్మానించినట్లు ఆయన వెల్లడించారు, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ లోకసభ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని రేవంత్ రెడ్డితో మృత్యుంజయం చర్చించినట్లు తెలుస్తోంది,కరీంనగర్ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చ జరిగినట్లు సమాచారం.

# ఇందుర్తి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



ఓదెల/పెద్దపల్లి మార్చి 30(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామ ఎస్సీ కాలనీలో తాసిల్దార్ బి యాకన్న ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ స్వేచ్ఛ సోదరా భావం సమానత్వం అనే భావంతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ రెండు గ్లాసుల పద్ధతిని నివారించడం కోసం అదేవిధంగా ఎస్సీలను దేవాలయంలోకి ప్రవేశించడం అదేవిధంగా అంటరానితనం నిర్మూలించడం సమానత్వంతో అందరిని విందులకు వినోదాలకు తారతమ్యాలు లేకుండా నిర్వహించుకోవడం ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు ప్రతి నెల చివరి వారం దళితవాడలో సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ నిధులు సరియైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అనే తెలుసుకోవడం కోసం దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా అందరికీ సమానత్వం కలిగించే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ నేపథ్యంలో బాల కార్మికుల నియంత్రణ అరికట్టాలని బాలలను బడికి పంపించి ప్రయత్నం చేయాలని అదేవిధంగా దళితవాడలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్ ఎంపీడీవో తిరుపతి పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ లక్ష్మీ రాజం గౌడ్ ఎస్సీ కాలనీ కుల సంఘం నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# టిబి రహిత గ్రామా పంచాయతీలుగా మార్చుదాం

ఖమ్మం/ తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామ పంచాయతీలో శనివారం జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు, డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించి

క్యాంపు నిర్వహించారు. వృద్ధులు దయాబెటిక్, బిపి ,పరీక్షలు నిర్వహించి అంబేద్కర్ నగర్ గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ పెద్ద పుల్లయ్య, టిబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్ మాట్లాడుతూ 2025 కల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీని టిబి ఫ్రీ పంచాయతీగా మార్చాలని ప్రతి గ్రామపంచాయతీలో టీబీ లక్షణాలున్న వారి నుండి కల్లె నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి స్వచ్ఛందంగా ముందుకొచ్చి టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కల్లెపరీక్షలు చేయించుకోవాలి అని తెలిపారు . టిబి వ్యాధి లక్షణాలు రెండు వారాలపై పడి దగ్గు జ్వరం రావడం,రాత్రి సమయంలో చెమటలు పట్టడం ఆకలి లేకపోవడం,

బరువు తగ్గడం ఈ లక్షణాలు కనిపించినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నివారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు గురించి తెలియజేశారు. ఈ టీబీ వ్యాధికి సంబంధించిన మందులు పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్ ,పంచాయతీ సెక్రెటరీ ఉషారాణి, ఏఎన్ఎం అరుణిము, ఆశా కార్యకర్త సునీత, జయమ్మ పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో తలెత్తిన వివాదం..?





- **పట్టా భూమిలో గ్రామపంచాయతీకి శంకుస్థాపన..!**
- **నూతన గ్రామపంచాయతీకి స్థలం కేటాయించని అధికారులు..!**
- **రూ. 20 లక్షల నిధుల కేటాయింపు...**
- **ఎక్కడ కనిపించని శిలాఫలకం..**
- **ఆదిలోనే వివాదంగా మారిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం**

హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 30 (అక్షరం న్యూస్):

గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణానికి హడావుడిగా శంకుస్థాపన చేసి స్థలం కేటాయించకపోవడంతో వివాదం తలెత్తింది. వివరాల్లోకి వెళ్తే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు అప్పటి హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ నిర్మాణానికి తాత్కాలికంగా శిలాఫలకం పెట్టి హడావుడిగా ఆవిష్కరించారు. శిలాఫలకం పెట్టిన స్థలం పట్టా భూమి కావడంతో సదరు భూమి యజమానులు వల్లెపు తిరుపతి, వల్లెపు మొగిలి అభ్యంతరం తెలిపాడు. పక్కనే ఉన్న స్థలంలో నిర్మాణం చేపట్టాలని అప్పటి ఒక స్థానిక ప్రజాప్రతినిధితో పాటు కొందరు గ్రామస్తులు నిర్ణయించారు. ఆ భూమికి సైతం ప్రయివేట్ పట్టాలు ఉండడంతో పట్టాదారు ప్రహరీ నిర్మాణం చేసుకుంటుండగా కొంతమంది గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేయాలని శిలఫలకం వేసి వదిలేయడంతో పట్టదారులు, కొంతమంది గ్రామస్తులు, మాజీ ప్రజాప్రతినిధుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. సదరు భూమిలో శనివారం తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ క్షేత్ర స్థాయి విచారణ చేపట్టారు. ఈ వివాదానికి సంబంధించి రెవెన్యూ అధికారులను వివరణ కోరగా పంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని భావించిన ఆ స్థలం ప్రభుత్వ భూమి కాదని రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ తెల్పి చెప్పారు. అంటే ప్రైవేట్ భూమిలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసినట్లు తెలుస్తోంది. రెవెన్యూ అధికారులు గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమిని గుర్తించి, నూతన గ్రామపంచాయతీకి కేటాయిస్తే నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని ఎంపిడిఓ వీరేశం తెలిపారు. నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం భూమి కేటాయించిన వెంటనే నిర్మాణానికి ప్రణాళిక ప్రకారం పనులు మొదలవుతాయన్నారు.

# పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలి...





**జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**

ఖమ్మం/ తల్లాడ మార్చి 30 (అక్షరంన్యూస్)

ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలని, పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎఫ్పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్) లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, చింతకాని మండలం నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు చేపడుతున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 3, కస్తూరిబా బాలికల విద్యాలయాలకు 6 చొప్పున, ఉన్నత ప్రాథమికొన్నత పాఠశాలలకు ఒకటి చొప్పున ఐఎఫ్పి లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠాల బోధన, డిజిటల్ తరగతుల ద్వారా సులభంగా అర్థం అవుతుందని, ఉపాధ్యాయులకు బోధన కూడా సులువు అవుతుందని ఆయన తెలిపారు. అంతకుముందు కలెక్టర్, పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో మౌలిక సదుపాయాలకల్పన ను తనిఖీ చేశారు. పరీక్షలకు సంబంధించి జవాబుపత్రాల రవాణా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు.

ఈ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, చింతకాని మండల తహసీల్దార్ రమేష్, ఎంపిడివో రామయ్య, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి..

- **మత సామరస్యతను కాపాడే బాధ్యత మనది..**
- **ఘనంగా రన్ ఫర్ జీసస్... ఎస్సై షేక్ షాకీర్**
- **ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**



ఖమ్మం/తల్లాడ కల్లూరు మార్చి 30 (అక్షరంన్యూస్)

మతసామరస్యతను కాపాడాలని దేశ పౌరులుగా అట్టి బాధ్యత మన మీద ఉన్నదని ఎస్సై షేక్ షాకీర్,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ అన్నారు. కల్లూరు

మండల కేంద్రంలో మండల ఐక్య క్రైస్తవ సమైక్య ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ను శనివారము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై షేక్ షాకీర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు మార్గంలో నడవకుండా ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని ఆయన అన్నారు. క్రైస్తవ ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ మాట్లాడుతూ యేసు క్రీస్తు యొక్క సిలువ మరణ పునార్ధానములను ప్రకటిస్తూ యేసు కొరకు పరిగెత్తుట రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఏసు క్రీస్తు ప్రభువు మరణం ద్వారా సర్వ మానవాళికి పాప క్షమాపణ కలిగిందని అన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు వారు నేర్పించిన బోధ ప్రేమ,శాంతి, సమాధానము దేశంలో నెలకొల్పబడాలని అందుకు క్రైస్తవులందరూ ప్రార్థించాలని తెలియజేశారు. రాష్ట్రంలలో పలుచోట్ల క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని క్రైస్తవులు ఐక్యంగా ఉంటూ జరుగుతున్న దాడులను అందరు ముక్తకంఠంగా ఖండించాలని తెలిపారు. క్రీస్తు ప్రేమను తెలియజేస్తున్నా క్రైస్తవుల పై ఎందుకు దాడులు చేస్తున్నారో అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశము,రాష్ట్ర క్షేమం కొరకు ప్రార్థించాలని కోరారు. అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ,ఎన్సిసి,టిసిసి సంయుక్తంగా నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఎన్ఎస్పి క్రాస్ రోడ్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగింది. ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఎస్ఐ షాకీర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమం అధ్యంతం క్రైస్తవ మత పెద్దల ప్రార్థనలతో అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి.నిర్మల్ కుమార్, ఏఐసీసీ



జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు ,మండల అధ్యక్షులు టి.ఎబినేజర్,గౌరవ అధ్యక్షులు టి.సంజీవరావు, ఉపాధ్యక్షులు పి. దయాకర్, కార్యదర్శి ఎం.జాన్ పరంజ్యోతి,కె.మహేష్ ,కె.మెషక్, దాసరి నతానియల్,దేవ సహాయం, ఎం.కెనడీ రాజ్, సమర్పన్ పాల్, స్టీవెన్, రాజశేఖర్, సుందర్ రాజు, దాసన్న,పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు..

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609